నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
## విలేకరులు కావలెను
ఖమ్మం జిల్లాలో..
ఖమ్మం రూరల్, ఏన్కూర్, వేంసూర్, సత్తుపల్లి రూరల్
ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




సోమవారం 24, ఫిబ్రవరి 2025 8 పేజీలు



# ఫుడ్ సేఫ్టీపై ఫోకస్ ఏది..?

వివరాలు 2లో..

- నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు శూన్యం
- ఆహార తనిఖీ బృందాలు పర్యవేక్షణ లోపం
- బేకరీలు, డెయిరీ ఫుడ్ తయారీదారులు, రెస్టారెంట్లు, ప్యాకేజ్డ్ ఫుడ్ తయారుదారులు లైసెన్స్ కోసం రిజిస్ట్రేషన్ లో అలసత్వం.

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్ )-** ఈ జన్మమే రుచి చూడడానికి దొరికేరా...!ఈ లోకమే వండి వార్చడానికి వేదికరా...! మన రుచులను వర్ణించి ఒక సినిమా కవి రాసిన గీతం ఇది. అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటూ భారతదేశ సాంప్రదాయంలో భోజనాని భగవత్ స్వరూపంగా చెప్పుకుంటాము. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా గల్లీ గల్లీకో రెస్టారెంటు.. ఎక్కడ చూసినా హొటళ్లు.. టిపిన్ సెంటర్లు.. కర్రీ పాయింట్లు.. బేకరీలు.. డ్రై ఫుడ్ తయారీ కనిపిస్తున్నాయి. పుట్టగొడుగుల్లా హొటళ్లు పెరిగిపోవడంతో పని ఒత్తిడితోనో, ఉద్యోగాల్లో బిజీ అయిపోయో బయట తిండికి అలవాటు పడిపోయారు ప్రజలు. ఇది ఇలా ఉంటే కస్టమర్ లను బుట్టలో వేయడానికి రెస్టారెంట్లలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు కోసం ఆదరగొట్టే అంబియన్స్, కళ్ళు జిగేల్ అనే లైటింగ్స్ ఏర్పాటు చేస్తున్నారు వ్యాపారాస్తులు.

## శ్రీ స్థంభాద్రి ఆధ్యాత్మిక సమితి ఆధ్వర్యంలో శత సహస్ర హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం





8లో



## టీజీ సెట్ పరీక్షా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2లో

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :** తల్లాడ మండలం లో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయమును సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే అన్నారు..

2లో

## న్యాయానికి సంకెళ్లా..
# కన్నీరు పెట్టిన రైతన్నలు...

- అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కిన ఏవోపై దుశ్చర్య
- ఉత్తమ అధికారి ఇక కటకటాల పాలేనా!??

గళం గళం కలిసి నినాదమైంది... అడుగడుగున కలిసి సమూహమైంది... ఊరూ, వాడ ఒక్కటై “న్యాయానికి సంకెళ్లా’ అని ఓ అధికారిని ఇరకాటంలో పడేశారని ఒక పెట్టున గర్జించింది రైతాంగం.. త్వరలోనే కడిగిన ముత్యంలా ఆయన బయటకు వస్తారని ఆకాంక్షిస్తున్నా రైతన్నలు.

**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) -** అసలా అధికారి ఎవరు.ఆయన రైతన్నలకు చేసిన సేవలేంటి... ఆయనకు గతంలో తెలంగాణ ప్రభుత్వం నుంచి ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాలు సైతం అందాయి. ఆయనకు వచ్చిన మచ్చ ఏంటి.. అనే సంఘటన గురించి విశ్లేషంగా తెలుసుకుందామా.....వివరాల్లోకి వెళ్తే అశ్వాపురం మండలంలో వ్యవసాయశాఖలో సాయి నంతన్ కుమార్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టి సుమారు ఆరు సంవత్సరాలు గడిచాయి. ఈయన వ్యక్తిత్వం గురించి స్వయంగా ఆ మండలంలో ఏ రైతును కదిలించినా ఆ సారా చాలా మంచి మనస్సున్న మనిషి అని, ఆయన చీమకు కూడా హాని చేయకుండా కుల, మతాలకు, రాజకీయ నాయకులకు, రైతు సంఘాలకు, బడుగు బలహీన వర్గాలకు తన వృత్తి ధర్మాన్ని బాధ్యతతో నిర్వర్తిస్తుంటారని అభిప్రాయం వ్యక్తమవుతోంది.



2లో

# ఫుడ్ సేఫ్టీపై ఫోకస్ ఏది..?

**మొదటి పేజీ తరువాయి**

ఇదంతా పైపైకే అని తినడానికి వచ్చిన వారికి తెలియదు. తమ స్వలాభం కోసం వ్యాపార అభివృద్ధికి కావలసిన నాణ్యత ప్రమాణాలు ప్రక్కన పడేసి ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారు. దీనికి తోడు ప్రస్తుతం మార్కెట్లో ఫుడ్ డెలివరీ యాప్స్ వచ్చినప్పటి నుంచి జనాలు కాలు కూడా కదపకుండా కూర్చున్న చోటికే భోజనం తెప్పించుకుంటున్నారు. అది కూడా ఇలాంటి అలాంటి భోజనం కాదు బిర్యానీలు, బర్గర్లు, ఫిజ్జాలు అంటూ ఎన్నో ఐటెంమ్స్‌కి అలవాటు పడిపోయారు. ఇంత జరుగుతున్నా వీటిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు నాణ్యత ప్రమాణాలను పాటించని వాటిపై ఫోకస్ పెట్టకపోవడం విచారకరం అంటున్నారు పలువురు. నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంతో ఫుడ్ వ్యాపారం చేసే వారి పై అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉండగా చూసి చూడనట్టు వ్యవహారిస్తున్నారు. ప్రధానంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఆహార తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షించాలి. మొబైల్ ఫుడ్ లాబ్స్ ద్వారా రోజు ఫుడ్ శాంపిల్స్ లను సేకరించి టెస్టులు చేయాలి. ప్రభుత్వ హాస్టల్స్, ప్రైవేటు బోర్డింగ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లు, బేకరీలు, డెయిరీ ఫుడ్ తయారీదారులు, రెస్టారెంట్లు, ప్యాకేజ్డ్ ఫుడ్ తయారుదారులు (ఎఫ్ఎస్ఎస్ఏఐ) లైసెన్స్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారా లేదా అనేది పర్యవేక్షించాలి. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006 ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించని ఫుడ్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గతంలో తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించిన పరిస్థితి మాత్రం మారడం లేదు. టాస్క్ ఫోర్స్ , ఫుడ్ సేఫ్టీ అన్ వీల్స్ (ఫుడ్ లాబ్స్), అకస్మిక తనిఖీలు, అవగాహన సదస్సులను నిరంతరం నిర్వహించాలి. ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రతి శనివారం మొబైల్ ఫుడ్ లాబ్స్ ద్వారా టెస్టులను నిర్వహించడం చేయాలి. రానున్న ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని రోడ్లపై శీతల పానియాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఫుడ్ సేఫ్టీ పై ఫుడ్ బిజినెస్ ఆపరేటర్స్ తో అవగాహన సదస్సు లను నిర్వహించి, ఫుడ్ సేఫ్టీ పై శిక్షణను అందించాలి. ఆహార పదార్థాల తయారీలో సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడుతున్నావారి పై క్రిమినల్ చర్యాలు తీసుకోవాలి, తెగులు నియంత్రణ రికార్డులు, నీటి విశ్లేషణ నివేదికలు, ఉద్యోగుల ఆరోగ్య రికార్డులు, ఎఫ్ఓఎస్టీఎసిఎఫ్ సర్టిఫికేట్లు, ఆహారం, ప్యాకేజింగ్ మెటీరియల్‌ల పరీక్ష రికార్డులు కూడా పర్యవేక్షణలో ఉంటాయి. కానీ వీటిని నిర్వహించక పోవడం వలన హెూటల్, రెస్టారెంట్ వారికి మంచి అవకాశంలా మారింది. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు సోదలు నిర్వహించడం ద్వారా ప్రజారోగ్యం మెరుగు పడుతుందని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# న్యాయానికి సంకెళ్లా.. కన్నీరు పెట్టిన రైతన్నలు...










**మొదటి పేజీ తరువాయి**

సాధారణంగా ప్రతి ఉద్యోగి 8గంటలు వని దినాలను పాటిస్తుంటే ఈయన మాత్రం ప్రతి రోజు సుమారు 12గంటలు రైతుల కోసం పనిచేస్తుండే వారని పేరుంది. తన డ్యూటీ వనుల్లో ఏనాడు కూడా పెండింగ్ లేకుండా దినచర్యలో భాగంగా వనులు పూర్తి చేసుకుంటూ రైతులకు నిత్యం ఆఫీసులో అందుబాటులో ఉండే వ్యక్తి వ్యవసాయ అధికారి ఆయనే.

### ఏవో సంతన్ కు దక్కిన గౌరవం ఇదేనా :




అశ్వాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి సంతన్ కుమార్ ఈ నెల 20తేదీనాడు అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఏవో సాయిని నంతన్ కుమార్ ఆయనపై ఏసీబీకి పట్టు పడటం, దాని వెనక నీగూఢ రహన్యం దాగున్నదని అక్కడి రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఈయన పై కొందరు ఫెర్టిలైజర్ షాపులు, ఎరువులు, పురుగు మందుల షాపులు కొందరు , కాటన్ ట్రేడర్స్ మరికొందరు యజమానులు కక్షగట్టారని తెలుస్తోంది. ఎందుకంటే వీరి నాసిరకం, అక్రమ పత్తి ఎగుమతి దందాను ఆయన నిజాయితీతో పనిచేసి నాసిరకం అనేవి లేకుండా చేయడంలో ఆయన కృతకృత్యులయ్యారని అర్ధమవుతోంది. దీంతో ఆయన అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారనడంలో అతిశయోక్తి కాదేమో. దీంతో వీరంతా ఏకమై ఆయన్ను ఇక్కడి నుంచి ఎలాగైనా బయటకు వెళ్లగొట్టాలని ప్రణాళికా రూపొందించి ఆ ప్లాన్ ప్రకారమే ఏసీబీకి రాంగ్ ఇన్ఫర్మేషన్ ఇచ్చి ఆయన తప్పుడు పనులు చేయించి ఏసీబీ వలలో చిక్కించారని రైతులు, పలు రాజకీయ నాయకులు సైతం చెప్పకనే చెబుతున్నారు.

### న్యాయ పోరాటం చేస్తాం - రైతులు

ప్రత్యేక అధికారితోనైనా విచారణ చేపట్టేంతవరకు మండల రైతులు. న్యాయ పోరాటం చేస్తామంటున్నారు. గతంలో తెలంగాణ ప్రభుత్వమే ఆయన్ను ఉత్తమ అధికారిగా ఎంపిక చేసి మరి ప్రశంసా పత్రాలు సైతం అందజేశారు. ఇవ్వడేమో కొంతమంది దుర్మార్గులు ఇచ్చిన ముడువులకు ఆశ చూపి ఏసీబీతో ఇరికించారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### క్షేత్రస్థాయిలోనే సమస్యలు పరిష్కరించేవారాయన....

అధికారి అనగానే వారికి రెండు కొమ్ములు వచ్చి వడతాయేమో కానీ.. తన యాటిట్యూడ్ చూపించడం వారికి ఆనవాయితీగా వస్తోంది. కానీ ఈ అధికారి మాత్రం అందుకు భిన్నంగా రైతు మనిషి– రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో వెళ్లి వారి నమన్యలను అప్పటికప్పుడే వరిష్కరించి వారికి తగిన సూచనలు, నలహాలు అందించడంలో ఆయనకు ఆయనే సాటి. ఆయనకు ఈ మండలంలో ఉన్న ప్రజాదరణ, రైతులపై మక్కువ, రైతులకు చేసిన సేవలు ప్రత్యేక నిదర్శనం. అలాంటి అధికారికి అవినీతికి శాఖ అధికారి వలలో చిక్కడం వెనుక కొందరు తమ స్వార్ధం, స్వలావం కోసం అవినీతి అక్రమాలకు ఆయన సహకరించినందుకే ఆయన్ను ఏసీబీ వలలో ఇరికించారని, ఇది ఏ మాత్రం నమంజనంగా లేదని రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సుదీర్ఘకాలం మాయని మచ్చలేని ఆ అధికారికి, నిస్వార్థంగా సేవలందిస్తూ నిర్భయంగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు దక్కిన గౌరవం ఇదేనా అంటూ రైతులు తమ ఆక్రోశం వెళ్లగక్కారు. ఇలాంటి అధికారిని కోల్పోవడం ఇది ఒక యాదృచ్ఛికమని, దౌర్భాగ్యమేనని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది.

### అవినీతి అంటేనే ఆయనకు ఆమడ దూరం :

ఉద్యోగమనేది దేవుడిచ్చిన వరం. అలాంటిదాన్ని మనం బాధ్యతతో నెరవేర్చాలనే తత్వం ఆయనది. సానుకూలంగా స్పందించే వ్యక్తిత్వం ఆయనకు సొంతం. అశ్వాపురం మండలంలో 24 పంచాయతీల్లోని సుమారు 80గ్రామాలు ఉన్న ఈ ప్రాంతంలో ఎక్కువ రైతాంగం కలిగి ఉండటం వివిధ రకాల వంటలు, వరి, కాటన్, మిర్చి ఎక్కువ శాతం, కూరగాయలు, అవరాలు, వివిధ రకాల వంటలకు మెరుగైన నూతన వంగడాలను అందజేయడం, వంట మార్పిడి, డ్రిప్ ఇరిగేషన్ , భూసార పరీక్షలు ,వల్ల కలిగే లాభాలు, వాతావరణ ప్రతికూల సమాచారం మండలంలో ఉన్నటువంటి రైతు వేదికల్లో రేకులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో అందించడంలో ఆయన సేవలు మరవలేనివి.

### చరిత్రలో ఎక్కడాలేని సానుభూతి దక్కడం అరుదైనదే :

దేశ చరిత్రలో అవినీతికి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన వివిధ శాఖల అధికారుల విషయంలో ఆయా మండలాల్లో గ్రామాల్లో స్పందించడం అరుదుగా కనిపిస్తుంది. కానీ అశ్వాపురం మండలంలో ఏవో సాయి నంతన్ కుమార్ కు జరిగినటువంటి అన్యాయాన్ని మండల వరిధిలో ఉన్న వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, రైతులు, మండల ప్రజలు స్వచ్ఛందంగా తమ వంతు బాధ్యతగా మంచి అధికారిని కోల్పోవడం దురదృష్టంగా భావిస్తున్నామని, ఆ అధికారికి తిరిగి ఉద్యోగ బాధ్యతలు వచ్చేంత వరకు మద్దతు ఎల్లవేళలా ఉంటుందని వారు బహిరంగంగానే ప్రకటిస్తుండటం విశేషం.

# టీజీ సెట్ పరీక్షా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** నవభారత్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన టీజీ సెట్ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్‌వి.పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించి, 6,7,8,9 తరగతులకు సంబంధించి బ్యాక్ లాక్స్ కొరకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోన్న సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, గురుకుల విద్యాలయ సంస్థల్లో ప్రవేశాల కోసం 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలోని అన్ని తరగతులకు పరిశీలించి, విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని గమనించారు. విద్యార్థులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని పరీక్షకు హాజరయ్యె విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రానికి 460 మంది విద్యార్థులు కేటాయించగా అందులో 444 మంది విద్యార్థులు హాజరయ్యారని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మరియు మంత్రులు అందరూ అభివృద్ధి సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. 6 గ్యారంటీలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు..రైతును రాజును చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు,ఇందులో భాగంగానే మెజార్టీ స్థాయిలో స్థానిక సంస్థలు గెలిచి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కానుక ఇవ్వాలని స్పష్టం చేశారు.. గత పది ఏళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని పేర్కొన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , కల్లూరు ఏఎంసీ చైర్మన్ శ్రీమతి భాగం నీరజ చౌదరి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**




**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** జిల్లాలో ఈదురుగాలులు అకాల వర్షం కారణంగా పంట నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. రెండు రోజుల పాటు ఈదురు గాలులు అకాల వర్షం కారణంగా కళ్ళాలలో పోసిన మిర్చి పంటకు నష్టం జరిగిందని,అలాగే మొక్కజొన్న మిర్చి తోటలు గాలికి వంగి పోయాయని తెలిపారు. ఇప్పటికే రైతాంగం పంటలకు పెట్టుబడి పెట్టి అమ్మడానికి సిద్ధంగా ఉన్న కల్లాల్లో పంట తడిసి పోవడం వలన సరైన ధర పలకదేమో తాలు పేరుతో తక్కువ ధరకు అమ్మాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నార న్నారు. మొక్కజొన్న మామిడి రైతులు కూడా వేసిన పంట ఒంగి పోవడంతో మళ్ళీ పంట వేయాల్సిన పరిస్థితి అక్కడక్కడ ఉందని అన్నారు. అందుకని ప్రభుత్వం క్షేత్రస్థాయి సర్వే జరిపి పంట నష్టం అంచనా వేయాలని,నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మళ్ళీ తిరిగి పంట వేయాల్సి వస్తె ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు




**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)** – దమ్మపేట మండలంలో జరుగుతున్న పలు శుభకార్యాల్లో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం పాల్గొన్నారు. దీనిలో భాగంగా గుత్తావారిగూడెం (గ్రామం)లో వందే వెంకటేష్, రాములమ్మ దంపతుల కుమారుడు రఘువర్మ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎర్రగుంపు(గ్రామం)లో తాటి వెంకటేశ్వర్లు, తిరుపతమ్మ దంపతుల కుమార్తె అనిత ప్రధానం కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. టి.యం గుంపు జగ్గారంలో మడివి నాగేంద్ర రావు, వెంకట లక్ష్మి దంపతుల కుమార్తె దీక్షిత ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. బొగ్గం రాజులగుంపు (గ్రామం)లో గుండె హనుమంతురావు హబల్లెమ్మ దంపతుల కుమారుడి అన్నప్రాసన వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. నాయుడుపేట(గ్రామం)లో యలమంచి రంగారావు మనవరాలి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో వారి వెంట నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, అంకత ఉమా మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ రూప్ సింగ్, సోయం రాజు బాబు, నాగేంద్ర, రెడ్డిమల్ల నాగయ్య, శ్రీరాముల చక్రధర్ రావు, తాటి పోతురాజు, కృష్ణ, సున్నం ప్రసాద్, వేద రాజు, సతీష్, తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరిలో దయా జాలి సాయం చేసే గుణం కలిగి ఉండాలి





### రెవరెండర్ ఫాదర్ కొమ్ము ఆంతోని విచారణ గురువు

### పరిశుద్ధ ఆరోగ్య మాత దేవాలయంలో గురుత్వ రజిత జూబిలి వారోత్సవం

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)** – సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరిలో దయా జాలి సాయం చేసే గుణం కలిగి ఉండాలని రెవరెండర్ ఫాదర్ కొమ్ము ఆంతోని అన్నారు. ఆదివారం చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామంలోని పరిశుద్ధ ఆరోగ్య మాత దేవాలయంలో ఘనంగా గురుత్వ రజిత జూబిలి వారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవరెండ్ ఫాదర్ కొమ్ము ఆంతోని (విచారణ గురువు) పాల్గొని పవిత్ర పూజా బలిని కార్యక్రమ నిర్వహించి ప్రభువుకు అర్పించడం జరిగింది. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో భక్తులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సమాజంలో కులాలు, మతాలు, వేరైనా సోదరుభావంతో మెలగాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరిలో సేవాగుణం పెంపొందాలన్నారు. సేవ చేయడానికి డబ్బుతో సంబంధం లేదని తోటి వారిని ప్రేమించి ఆప్యాయంగా పలకరించిన చాలన్నారు. నేటి సమాజంలో కులం మతం పేరుతో మనసుల మధ్య ప్రేమానురాగాలు తగ్గుతున్నాయని. అలాంటి వాటికి దూరంగా ఉంటూ అందరితో ఆప్యాయంగా కలిసిమెలిసి ఉండి ఒకరినొకరు సహాయ సహకారాలు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రెవరెండర్ ఫాదర్ గా కొమ్ము ఆంతోని 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పరిశుద్ధ ఆరోగ్య మాత దేవాలయం మత పెద్దలు ఫాదర్ ను శాలువాలతో పూల మాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం రెవరెండర్ ఫాదర్ ఇమ్మానుయేలు , ఫాదర్ లుకాస్, సంఘం పెద్దలు చాపలమడుగు బుజ్జి, మధు, కుమార్, లక్ష్మణరావు, వెంకన్న, లాలయ్య, పంతులు, వెంకటేష్, దడిగల మల్లేష్, శ్రీను, చంటి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రాములు, పేతులు, సత్యం, వివిధ పార్టీల నాయకులు వారాధి సత్యనారాయణ, తుమ్మలపల్లి సురేష్, సారేపల్లి శేఖర్, కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ ప్రోత్సాహక పరీక్షల నిర్వహణ




### డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ

**భద్రాచలం ఏటిడిఏ,సూర్య(మేజర్ న్యూస్)**– గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులలో దాగి ఉన్న మేధాశక్తిని, నైపుణ్యాలను వెలికి తీసి వారి భవిష్యత్తును ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రతిభ ప్రోత్సాహక పరీక్షల నిర్వహణ ప్రతిభావంతులను గుర్తించడానికి కృషి చేస్తున్నామని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని ఏ జి హెచ్ ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆమె సందర్శించారు. పరీక్షలు రాయడానికి వచ్చే బాలికలకు సూచనలు ఇస్తూ ఎటువంటి భయాందోళనలు మనసులో పెట్టుకోకుండా మీలో దాగి ఉన్న నైపుణ్యాలను ప్రతిభను వెలికి తీసి నిర్భయంగా పరీక్షలు రాసి అత్యుత్తమ ర్యాంకులు తెచ్చుకోవాలని అన్నారు. ఈ పరీక్షలు పదో తరగతి తర్వాత మీరు రాసే కాంపిటేటివ్ పరీక్షలు, జేఈఈ, నీట్, ఎంసెట్ పోటీ పరీక్షలు రాయడానికి ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఈ ప్రతిభా ప్రోత్సాహక పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థినిలకు ఉపాధ్యాయులు కానీ ఇంవ్జిలేటర్స్ గాని ఎవరు సహాయ సహకారాలు అందించవద్దని, పిల్లలు వారి ప్రతిభ ద్వారానే సొంతంగా పరీక్షలు రాసేలా చూడాలని, గ్రూప్స్ పరీక్షలు ఏ విధంగా పగడ్బందీగా నిర్వహిస్తారో ఆ విధంగా చాలా జాగ్రత్తగా నిర్వహించేటట్లు చూడాలని పరీక్షా కేంద్రం స్పాడ్, స్పెషలాఫీసర్ ఏటిడిఓ చంద్రమోహన్ కు ఆదేశించారు. అనంతరం పరీక్ష హాల్లో విద్యార్థినిలకు కల్పించిన వసతి సౌకర్యాల గురించి హెచ్ ఎం ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు జరుగు సమయంలో గురుకులం ఆర్సిఓ నాగార్జున రావు సందర్శించి ఉపాధ్యాయులు ఎవరు పరీక్షా హాల్లోకి వెళ్లకూడదని, పరీక్ష హాలులో సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవి ఉండకూడదని, ఇంవ్జిలేటర్లు ఎవరు పిల్లలకు సందేహాలు వస్తే వివరణ ఇవ్వకూడదన్నారు. వేరే పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులకు సంబంధించిన ఉపాధ్యాయులు ఎవరు పరీక్షా హాల్లోకి రాకుండా సంబంధిత స్కాడ్ చూడాలని, ఎటువంటి అవకతవ కలకు పాల్పడ కుండా ప్రశాంత వాతావరణం లో విద్యార్థినిలు పరీక్షలు బాగా రాసి మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల హెచ్ఎం సుభద్ర, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.



## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

### బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)**– మేధావులకు, ఉద్యోగులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం అయిందని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఘాటుగా విమర్శలు చేసారు . ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ప్రశాంతి నగర్, హేమచంద్రపురం, లక్ష్మీదేవిపల్లి తదితర ఏరియాలో ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు విద్యా భరోసా కార్డు ఇవ్వలేదని, టిఆర్ఎస్ ప్రభుత్వం 317 జీవో ఉద్యోగులను ఇబ్బంది పెట్టిందన్నారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ప్రజలను మోసగించాయని ఆరోపించారు. బిజెపి అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలిచాక 317 జీవోపై పోరాటం చేసి జీవో కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, టీచర్లు, పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహప్రతిష్ట మహోత్సవం

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**– మండలపరిధిలోని బసవతారకం కాలనీ పంచాయతీ సీతానగర్ కాలనీలో ఆదివారం బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవాలు ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగాయి. చివరోజు ఆదివారం ప్రతిష్టాంగ హోమము, నిత్య పూజ, రత్నన్యాసం, యంత్ర మరియు విగ్రహప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహప్రతిష్ట పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. వందలాది మంది మహిళలు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 2 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమాల్లో విగ్రహప్రతిష్ట ఉత్సవ కమిటీ సభ్యులు నామేపల్లి వెంకటేశ్వరరావు, మాలోత్ కృష్ణ, సిరికొండ రవి, కెలోత్ ప్రేమ్ కుమార్, బిమానపల్లి జయమ్మ, గుగులోత్ శంకర్, చల్లు వెంకన్న, మహేష్, రౌతు రామారావు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఏడిఈ వెంకటేశ్వరరావు, గంధం నర్సింహారావు, శ్రీకాంత్, చిన్న పండు, ఉండేటి శాంతివర్ధన్, బండి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ ప్రమోషన్




**కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్)**– కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భద్రాద్రి కొత్తగూడెం టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ ప్రమోషన్ ను ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్ట్ ప్రమోషన్ పొందిన పిల్లలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ భద్రాద్రి కొత్తగూడెంలో టైక్వాండో ఒలంపిక్ అయినా ఈ క్రీడ మరింత ముందుకు పోవుటకు తామంతా ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. కొత్తగూడెంలో టైక్వాండో అభివృద్ధికి ఎప్పుడు కృషి చేస్తామని, తల్లిదండ్రులు తమ పిల్లలకు వచ్చే సర్టిఫికెట్స్ వారికి ఉపయోగపడాలి అంటే గుర్తింపు పొందిన అసోసియేషన్లు నిర్వహించే క్రీడలలో మాత్రమే పాల్గొనాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆడవారికి సెల్ఫ్ డిఫెన్స్ చాలా ఉపయోగకరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం టైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ యండి మక్బూల్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ యండి సమియుద్దీన్, యండి అబ్దుల్ సలీం, గణిపాక మల్లేష్, సీనియర్ కోచ్‌లు కన్నయ్య, లక్కినేపల్లి రమేష్ కుమార్, ఎస్.కె యాకూబ్ పాషా, ఎండి మీరావలి పాషా, ఆర్గనైజర్ సెక్రెటరీ డి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్)**– కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## శ్రీ ఆత్మ లింగేశ్వర ఆలయంలో శివ కళ్యాణ ఉత్సవాలు ప్రారంభం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి వారి ఆలయములో శివరాత్రి మహోత్సవంలో భాగంగా శ్రీ శివ లీలా కళ్యాణం ఐదు రోజులు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలియజేసారు. దాంట్లో భాగంగా ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, ధ్వజారోహణం, సుహాసినిలచే, పసుపు కొట్టడం, తలంబ్రాలు కలపటం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. దీనితో ఐదు రోజుల పెళ్లి పనులు ఆదివారం నుంచి ప్రారంభమైనని ఆత్మలింగేశ్వర సేవా సంఘం వారు తెలిపారు.

## ఎకరానికి పంట నష్టపరహారం రూ 50 వేలు చెల్లించాలి



**టేకులపల్లి,సూర్య(మేజర్‌న్యూస్)-** అకాల వర్షానికి మొక్కజొన్న, మిర్చి పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, పంట నష్టంను సమగ్ర సర్వే నిర్వహించి ఎకరానికి రూ 50వేలు నష్టపరాహారం చెల్లించాలని, తడిచిపోయిన మిర్చిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,ఏఐకేఎంఎస్ నాయకులు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, ఏఐకేఎంఎస్ నాయకులు ఎట్టి నరసింహారావు, భూక్య హర్జ లుమాట్లాడారు .మండలంలోచేతికి వచ్చిన మొక్కజొన్న, మిర్చి అకాల వర్షంతో ముద్దయిందని, మొక్కజొన్న పడిపోయిందని, రైతు దిక్కు తోచని స్థితిలో నివ్వరపోయాడని, ప్రభుత్వం రైతాంగానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం మండలంలో 205 ఎకరాలలో పంట నష్టపోయినట్లు ప్రకటించారని అధిక మోతాదులో ఉండవచ్చని, సమగ్ర సర్వే ద్వారా మాత్రమే పంట నష్ట నిర్ధారణకు రావచ్చని అన్నారు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి, వారిని ఆదుకొని భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అతివృష్టి, అనావృష్టిలతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు భూక్య నర్సింగ్, రైతులు పాలిత్య హరిసింగ్, పాలిత్య కిసాన్, రమేష్, కాంతారావు, జంబో, శ్రీను,లింగా నునావత్ బాల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేనిని సన్మానించిన రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** భారత అథ్లెటిక్స్ సంఘం ఈసీ మెంబెర్, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె.సారంగపాణి భద్రాద్రి జిల్లా శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా నుండి చాలా మంది క్రీడాకారులు అథ్లెటిక్స్ విభాగంలో జాతీయ,అంతర్జాతీయ పోటీలలో పతకాలు సాధించడం జరుగుతున్నదని ఎమ్మెల్యేకు వివరించారు. భద్రాద్రి జిల్లాలో సింతేటిక్ ట్రాక్‌తో కూడిన డిస్ట్రిక్ట్ గ్రౌండ్ ఏర్పాటుకై ఎమ్మెల్యే తో చేర్చించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిల్లాలో క్రీడాకారులకు ఎల్లప్పుడు తోడుగా వుంటూ తమ సహాయ సహకారాలు అందిస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమం లో భద్రాద్రి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాయింట్ సెక్రటరీ డి.మల్లికార్జున్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎండీ . బాబ్జి, సెక్రటరీ అమిత్ కుమార్,అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు ఎం.నరేష్,కోచ్ లు నాగరాజు,వేణు, హనుమంతు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రిని బదనాం చేసేందుకే గుమ్మడి నరసయ్య ఆరోపణలు

### దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, షేక్ ఇమామ్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సచివాలయానికి వెళ్తే రమ్మని చెప్పి ఎండలో నిలబెట్టి అపాయింట్మెంట్ ఇవ్వలేదని ఆరోపించడం కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రిని బదనాం చేసేందుకేనని ఇల్లందు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి ఐఎన్టీయూసీ నాయకులు షేక్ ఇమామ్ అన్నారు. ఆదివారం జెకె క్వార్టర్స్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇల్లందుకు ఐదుసార్లు ఎమ్మెల్యేగా చేసిన గుమ్మడి నరసయ్య తన హయాంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని, అంతేకాకుండా ఇల్లందుకు బస్సు డిపో రెండుసార్లు మంజూరైనప్పటికీ వాటిని ఎమ్మెల్యేగా ఐదుసార్లు ఉన్న గుమ్మడి పోరాటం చేయకుండా నిర్లక్ష్యంగా ఉండడంతో అవి ఒకసారి మహబూబాబాద్ కు మరొకసారి మనుగూర్ ఇల్లందు బస్ డిపో తరలిపోయిందని అన్నారు. రాష్ట్ర శిక్షణ ఫారెస్టు కార్యాలయం, రైల్వే స్టేషన్ తరలిపోయినా పట్టించుకోలేదన్నారు. 2018లో ఎమ్మెల్యేగా గెలిచిన కోరం కనకయ్య మూతపడుతున్న జెకె 5ఓసిని సింగరేణి అధికారులతో మాట్లాడి తెరిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి కోరం కనకన్నకు దక్కిందని అన్నారు. ఐదుసార్లు గెలిచిన గుమ్మడి నరసయ్య హయాంలో ఇల్లందు అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉందన్నారు. కాగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుమ్మడి నరసయ్య ముఖ్యమంత్రిని ఎలా కలవాలో ఏ ఫార్మేట్లో కలవాలో తెలియకపోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చంద్రబాబు నాయుడు తాను కలవడానికి వచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా పిలిపించి మాట్లాడారని రేవంత్ రెడ్డి మాత్రం ఎండలో నిలబెట్టి అపాయింట్మెంట్ ఇవ్వకుండా అమర్యాదకరంగా ప్రవర్తించారని పేర్కొనడం సమంజసం కాదని, ఒక ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కలిసేందుకు వైయస్సార్ చంద్రబాబు నాయుడు అవకాశం అవకాశం ఇచ్చి ఉంటారేమోనని ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే గా ఉన్న గుమ్మడి నరసయ్య కు బాధ్యతాయుత ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి వెంటనే కలిసే అవకాశం దొరకాలంటే దొరకదని, గుమ్మడి నరసయ్య అంటే తమకు అభిమానమేనని, ఒక పద్ధతి ప్రకారం ఒక ఫార్మేట్‌లో కలిస్తే తప్పకుండా అపాయింట్మెంట్ దొరికేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలిపించి మాట్లాడేవాడని, కావాలని కాంగ్రెస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేయటం అర్ధరహితమని, తప్పుడు ఆరోపణలు మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో జెకె 5ఓసి ఫిట్ సెక్రటరీ పడిదల నవీన్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాటి బిక్షం, ఇల్లందు హరిహర క్షేత్రం ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం,జిల్లా నాయకురాలు కమలమ్మ, ఇల్లందు మహిళా పట్టణ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీస్తే మంచి పునాది ఏర్పడుతుంది





### ఐటీడీఏ పి ఓ.బి. రాహుల్

**పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్)-** పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసి భవిష్యత్తులో కాంపిటేటివ్ పరీక్షలు రాయడానికి ప్రతిభా ప్రోత్సాహ పరీక్షలు గిరిజన పిల్లల జీవితానికి తొలిమెట్టు అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం పాల్వంచలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ప్రతిభా ప్రోత్సాహ పరీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పిల్లలు పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు కొన్ని సూచనలు చేస్తూ ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి అయిన తర్వాత పై చదువులు చదవడానికి మీరు ఎన్నో రకాల కాంపిటేటివ్ ఎగ్జామ్స్ రాయవలసి ఉంటుందని ఆ పరీక్షలు సులభంగా రాయడానికి ఈ ప్రతిభా ప్రోత్సాహ పరీక్షలు ఎంతో దోహదపడతాయన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు, స్పెషలాఫీసర్లు పిల్లలు వారె సొంతంగా వారి మేధాశక్తిని పదును పెట్టి పరీక్షలు రాసేలా చూడాలని, ఎవరు వారికి సహకారం అందించవద్దని అన్నారు. గ్రూప్ పరీక్షలు ఎంత పగటి బందీగా నిర్వహిస్తామో ఆ విధంగా ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలు నిర్వహించాలని స్క్వాడ్, స్పెషలాఫీసర్ ఏటిడిఓ అశోక్‌కు ఆదేశించారు. ఈ పరీక్షలు రాయడం వలన విద్యార్థిని విద్యార్థులకు జేఈ, నీట్ ,ఎంసెట్ ఇతర కాంపిటేటివ్ ఎంట్రెన్స్ రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని, భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని మీ తెలివితేటలను రంగరించుకొని ఈ పరీక్షలు బాగా రాసి మంచి మెరిట్ తెచ్చుకోవాలని, మెరిట్ తెచ్చుకున్న విద్యార్థినీ విద్యార్థులకు పై చదువులకు తప్పనిసరిగా ఐటిడిఏ ద్వారా సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం పిల్లల స్టడీ అవర్స్ క్లాసును పరిశీలించి పిల్లలు వెనుకబడ్డ సబ్జెక్టులలో ఎవరు ఉన్నారో వారిని గుర్తించి వారు బాగా చదివేలా సంబంధిత సబ్జెక్టు టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారు చదివే విధివిధానాలను హెచ్ఎం పరిశీలించి సబ్జెక్ట్ టీచర్లు స్టడీ అవర్స్ సక్రమంగా జరిగేలా సూచనలు సలహాలు ఇచ్చి పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ఇంజనీరింగ్ మైనర్ రిపేర్ పనులను పరిశీలించి టాయిలెట్, బాత్రూములు, మైనర్ రిపేర్లు పనులు నాణ్యతగా ఉండేలా చేయించుకోవాలని హెచ్ఎంకు సూచించారు. ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలకు 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 48 మంది హాజరయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బద్రు,సంబంధిత ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతరామచంద్ర స్వామి, ముత్యాలమ్మ, బొడ్రాయిల వార్షికోత్సవం









**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని తెలగరామవరం గ్రామంలో శ్రీసీతరామ లక్ష్మణ హనుమాన్, శ్రీ ముత్యాలమ్మ, బొడ్రాయిల తృతీయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. మూడు రోజులు జరిగే వార్షికోత్సవంలో భాగంగా మొదటి రోజు మేళా తాళాల తో డప్పు వాయిద్యాలతో వేద మంత్రాలతో బొడ్రాయి, ముత్యాలమ్మ అమ్మ వార్ల కు పంచాభిషేకం, హెూమం, ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమం లో కమిటీ నిర్వాహకులు, గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్సీఎం చర్చిలో ఘనంగా దివ్యబలి పూజా కార్యక్రమం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని రావి నూతల గ్రామంలో ఆదివారం రోమన్ క్యాథలిక్ చర్చిలో ఖమ్మం మేత్రాసన పీఠాధిపతి సకిలి ప్రకాష్ రావు దివ్యబలి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విచారణ పరిధిలోని రోమన్ క్యాథలిక్ చర్చ్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభువైన ఏసుక్రీస్తుకి ప్రత్యేక పూజలు చేశారు. ఏసుప్రభు ఇతరులను ప్రేమించమని, ఇతరుల తప్పులు క్షమించమని బోధించారని, అట్టి బోధనలు తప్పనిసరిగా పాటించాలని అదేవిధంగా విశ్వాసులు కూడా పాటించాలని కోరారు. ఈ సందర్భంగా సంఘ విశ్వాసులు బిషప్ సకిలి ప్రకాష్ రావు ను పూలమాలలు వేసి శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ లు జి అమృతయ, మేడి కిరణ్ పాల్, విజయ్, జాజిరెడ్డి, జోనాతన్, సిస్టర్ ఆల్ ఫ్రీ సిస్టర్ బిజిలి,సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# నిరాహార దీక్షకు రోమన్ క్యాథలిక్ చర్చ్ మరియు దళ సభ్యుల సంఘీభావం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి సమీపాన నిర్మించిన సింగరేణి సైలో బంకర్ కాలుష్యం బారి నుండి తమను రక్షించాలని గత 14 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు రోమన్ క్యాథలిక్ చర్చ్ మరియు దళ సభ్యులు సంఘీభావం తెలిపారు. ఏసుక్రీస్తు తమ బాధలు ఎరిగి సింగరేణి అధికారుల మనసును మార్చి కాలుష్యం కోరల నుండి రక్షించాలని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారోజు శ్రీను, పాలకుర్తి నాగేశ్వరరావు, మారోజు నాగేశ్వరరావు, కదారి మదీనా, పాలకుర్తి రాజు, పాలకుర్తి ప్రభుదాసు, కొండ నాగరత్నం, పాలకుర్తి ప్రభాకర్ రావు, కిష్టపాటి కోటిరెడ్డి, కొత్త సాంబయ్య, రాజిని చంద్రం, వాడపల్లి నాగమణి, వాడపల్లి అరుణ, మారోజు నాగరాజు, పాలకుర్తి ప్రవీణ్, ఉప్పతల పద్మ, పలువురు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## -ఐదుగురిపై కేసు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణికారేపల్లి ఫిబ్రవరి 23)పేకాట స్థావరంపై కారే పల్లి ఎస్సై ఎన్. రాజారాం ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు దాడి చేసిన ఐదుగురు వ్యక్తులను అ దువులోకి తీసుకున్నారు. రేలకాయలపల్లికి చెందిన వ్యక్తులు పేకాట అడుతున్నారన్న సమాచారంతో పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న 5గురు వ్యక్తులను ఆదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుండి రూ. 4700 నగదు, 3 సెల్ ఫోన్లు, ఒక బైక్ను సీజ్ చేసి శోభన్బాబు, కొర్స కోటయ్య, భూక్య సురేష్, కుంజా సురేష్, రాజే ష్ లపై కేసునమోదు చేసినట్లు ఎస్సై ఎన్. రాజారాం తెలిపారు

# మాయమాటల కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు గమనించారు..

## -రాబోయే స్థానిక ఎన్నికలలో సత్తాచాటుదాం..

## -సింగరేణి ఆవిర్భావ దినోత్సవం



**సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి23)**

మండలంలోని ప్రజలలో బీఆర్ఎస్ అంటే భరోసా ఇచ్చేదిగా నమ్మకమని స్థానిక ఎన్నికలలో సత్తాచాటుదామని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ అన్నారు.ఆదివారం సింగరేణి మండలంలో మాజీ ఎమ్మెల్యే వివిధ గ్రామాల్లో పర్యటించారు.గేటురేలకాయల పల్లిలో మాజీ ఎంపీటీసీ ధర్మసోత్ శంకర్ గృహప్రవేశం వేడుక, ఇటీవల వివాహం జరిగిన గణిత రామారావు కుమారు డి ని ఆశీర్వదించారు. మోట్లగూడెంలో మృతి చెందిన సూరపాక రాంబాయి సంస్మరణ కార్యక్రమానికి హాజరై రాంబా కి చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. అప్పాయిగూడెంలో వంచె కట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ 6గ్యారంటీలు, 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసగించి అధికారం లోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ మోసాన్ని ప్రజలను గ్రహించి తగిన బుద్దిచెప్పనున్నారన్నారు. మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నేత కేసీఆర్ మాత్రమే ప్రజల కష్టాలు తీర్చి భరోసా కల్పి స్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, నాయకులు జడల వెంకటేశ్వర , జర్పుల హచ్చు, సాగబోయిన సతీష్, వీరబాబు, నామా శంకర్, జుంకీలాల్, శంకర్, సోమందుల నాగరాజు, జడల క ళ్యాణ్, దారావత్ వికాస్, భూక్యా మధు, గణిత ముత్యాలరావు, మూతి కోటేశ్వరరావు, బొల్లి అప్పారావు, వాంకుడోత్ పూర్ణ, భూక్యా కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదురెదురుగా ఆటో కారు ఢీ

## - నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలం లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటో కారు ఢీకొనడంతో ప్రమా దం చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం టేకు లపల్లి గ్రామం వద్ద శనివారం అర్థ రాత్రి ఆటో, కారు డికొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన బీరవల్లి వీరయ్య, బీరవల్లి వెంకటి, బీరవల్లి మోహన్రావు లు దశదిన కర్మ కార్యానికి మటన్ కొని తీసుకొచ్చే ఒదుకు చెన్నూరు కి చెందిన ఆటోలో కొత్తగూడెం బయలు దేరారు. ఆటో టేకులపల్లి గ్రామ వద్దకు చేరుకున్న సమయంలో జంగారెడ్డిగూడెం నుండి హైదరాబాద్ కి వెళుతున్న కారు, ఆటోలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న డ్రైవర్ తోపాటు ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద ఘటన తెలిసి వియ్యం బంజర్ ఏఎస్ఐ సత్యనారాయణ చేరుకొని పరిశీలించి 108 వాహనంలో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కూసుమంచి జర్నలిస్టులు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

ఖమ్మం రూరల్ మండలం నాయుడు పేట బైపాస్ లోని ఓ పంక్షన్ హాల్ జరిగిన వివాహ కార్యక్ర మానికి హాజరైనా కూసుమంచి జర్నలిస్టులు నీవు దంపతులను ఆశీర్వదించారు. కూసుమంచి మండలం గురువాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి రమాదేవి కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల జర్నలిస్టులు పెండ్ర అంజయ్య, గరిణి నాగేశ్వరరావు, కొండా శ్రీనివాస్ రావు, కొలికపొంగు సతీష్, మాతంగి భార్గవ్, వేముల జనార్ధన్ రావు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా తెలంగాణ గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్ష




**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల లో 5 వ తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం వైరా లోని గురుకుల పాఠశాలలో నిర్వహించారు 399 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలో పాల్గొన్నారు ఆరుగురు విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారని పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్ బి రమ తెలిపారు. గురుకుల పాఠశాల లో . పరీక్షా కేంద్రానికి విద్యార్థులు ఉదయం 10 గంటలకు చేరుకున్నారు 11 గంటలకు పరీక్ష నిర్వహించారు.

# ప్రభుత్వ భూమి అక్రమణ చేయలేదు

## -అధికారుల అనుమతితోనే సేవాలాల్ కార్యక్రమం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి22)టీసీ హాస్టల్ కు కేటాయించిన ప్రభుత్వం భూమిని ఏ సామాజిక వర్గం ఆక్రమించలేదని సేవాలాల్ కమిటీ నాయకులు అన్నారు. ఆదివారం కారే పల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వ హించిన సేవాలాల్ జయంతిని పోలీస్ క్వార్టర్స్ ఎదురుగా ఉన్న స్థలంలో అధికా రుల అనుమతితో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిధిగా జరిపామన్నారు. బంజారాలా ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ప్రశాంతంగా ప్రభుత్వ భాహిములో నిర్వహిస్తే దానిని కొందరు వక్రీకరించి ప్రభుత్వ భూమిని అక్రమించినట్లు ప్రచారం చేయటం, అధికారులకు వి ర్యాదుచేయటం విచాకరమన్నారు. కులాలు వేరైనా దేవుడు ఒక్కడే అని, కొందరు తమ దైవ కార్యక్రమాన్ని కించపరిచే వి ధంగా ప్రవర్తిస్తే సహించేది లేదన్నారు. సేవాలాల్ జయంతి కి సహకరించిన వారికి సేవాలాల్ కమిటీ కృతజ్ఞతలు తెలిపి %శీ%ది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్, ఎలెచ్పీఎస్ మండల అధ్యక్షులు అంగోత్ రవి, లైవ్ మండల అధ్యక్షులు బానోత్ కళ్యాణ్, సేవాలాల్ కమిటీ నాయకులు బానోత్ రాములు, భూక్య హర్యనాయక్, బానోత్ శంకర్, ఇస్లావత్ రత్న, తేజావత్ బాబురావు, బానోత్ బాలాజీ, వాంకుడోత్ సక్రు తదిరులు పాల్గొన్నారు.

# దుర్గా మల్లికార్జున స్వామి ఆలయానికి విరాళం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

మహాశివరాత్రి సందర్భంగా పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామంలోని ఎన్ఎస్పి కాలువ వద్ద కొలువైయున్న శ్రీ దుర్గా మల్లికార్జున స్వామి దేవాల యం ముస్తాబయింది. ఈ సందర్భంగా రెండు ఆలయాలకు రంగులు వేసేందుకు అవసరమైన నగదుని గంగదేవి పాడు గ్రామానికి చెందిన సబ్ రిజిస్టర్ బానోతు జగన్ రూ. 33.3 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటేశ్వరరావు, బానోతు కృష్ణ, వేముల వెంకటేశ్వరరావు, వంగ చంద్రశేఖర్, పర్వతం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మనువాద బిజెపి విధానాలను తిప్పి కొట్టండి....దళితులంతా ఐక్యం కావాలి...

## దళితులపై వివక్ష ఇంకెన్నాళ్లు.., కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ









**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**

దళితులపై ఇంకెన్నాళ్లు వివక్ష కొనసాగుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కెవిపిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ అన్నారు. మండలంలోని రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో కెవిపిఎస్ పాలేరు డివిజన్ సదస్సు ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని నాయుడుపేట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ ప్రారంభించారు. నాయుడుపేట చౌరస్తా నుంచి రాంలీలా ఫంక్షన్ హాల్ వరకు భారీ జన సందోహంతో కెవిపిఎస్ జిందాబాద్ అంటూ నినాదాలతో ర్యాలీ కొనసాగింది. అనంతరం రామ్ లీలా ఫంక్షన్ హాల్లో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. ఆత్మగౌరవం,సమానత్వం,కుల నిర్మూలన అనే లక్ష్యాలతో ఏర్పడిన సంఘం కెవిపిఎస్ అని తెలిపారు. కెవిపిఎస్ రాష్ట్రంలో వేలాది గ్రామాల్లో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై అంటరానితనంపై అనేక పోరాట ాలు చేసి విజయాలు సాధించిన ఘనత కెవిపిఎస్ కు ఉందన్నారు. ఆలయ ప్రవేశాలు,రెండు గ్లాసుల విధానం,గ్రామాల్లో కులం పేరుతో వివక్ష ఇలా అనేక ఘటనలపై కెవిపిఎస్ ఎప్పటికప్పుడు అగ్రకుల అధిపత్యాన్ని చీల్చి చెండాడుతూ దళితులకు అండగా ఉందన్నారు. స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితవాడలు అత్యంత దుర్భరంగా పరిస్థితిలో ఉన్నాయని ఎస్సీ జనాభా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో 20వేల కోట్ల రూపాయల కేటాయించి దళితవాడల అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. ఈ దేశంలో ఎస్సీలకు సెంట్ భూమి లేకుండా చేసింది బ్రాహ్మణ ఆధిపత్యమే అన్నారు. ఈ దేశంలో దళితులు వెనుక పడటానికి ప్రధాన కారణం మనువాదమేనన్నారు. దళితులంతా ఐక్యమై మనువాదులపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకులు బండి రమేష్ మాట్లాడారు. మనుషులంతా సమానమేనని ఎటువంటి వివక్ష లేకుండా సోదర భావంతో మెలగాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారం చేపట్టాక మనస్మృతిని తిరిగి అమలు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. వర్గీకరణ పేరుతో దళితుల మధ్య వైశ్యమ్యాలు సృష్టించి పబ్బం గడుపుకునేందుకు కుట్రలు పన్నుతుందని విమర్శించారు. దళితులంతా ఐక్యమై మతోన్మాద బిజెపిని గ్రామాల్లోకి రాకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. లాల్ నీల్ జెండాలు ఏకం కావాలని,కమ్యూనిస్టులు,అంబేద్కరిస్టులు ఏకమైతే మతోన్మాద ఆగడాలు చెల్లవని తెలిపారు. రాబోయే రోజుల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినూత్నమైన పోరాటాలు నిర్వహించి సమాజంలో ఎటువంటి వివక్ష లేకుండా కృషి చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తామన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా కుల వివక్ష పై పోరాటాలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. అనంతరం 25 మందితో పాలేరు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా పగిడి కత్తుల నాగేశ్వరరావు కొమ్ము శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లాల ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్,ఐద్వా రాష్ట్ర నాయకురాలు మాచర్ల భారతి,ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ,బండి పద్మ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, వ్యకాస నాయకులు నంద్ర ప్రసాద్,బోట్ల సాగర్, చిరంజీవి,దాసరి మహేందర్,రాము వెంకట్రావు,అరేంపుల ఉపేందర్, స్టాలిన్,భాస్కర్, గోపి,జానకి రాములు, నవీన్ పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి అజయ్







**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం పేవిలియన్ గ్రౌండ్ నందు శ్రీ స్తంబాద్రి ఆధ్యాత్మిక సమితి వేములపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా పూజలో ఆదివారం పాల్గొన్నారు. రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు సూతగాని సంగయ్య కుటుంబ వేడుకకు హాజరైనా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఖమ్మం స్వర్ణభారతి కల్యాణమండపం నందు అంకతి తిరుమలరావు కుమార్తె లక్ష్మి ప్రసన్న తిలక్ వివాహానికి హాజరై వదువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. సిపిఐ నాయకుడు జానిమియా కుమారుడు లతీఫ్ నవాజ్ వివాహానికి హాజరైన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల







**సూర్య ప్రతినిధి ఖమ్మం**

నేలకొండపల్లి లో మాజీ ఎంపీటీసీ మైస శంకర్‌బిధనలక్ష్మి కుమారుడి వివాహ కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులు మైసా జగదీష్ - సుమలత లను ఆదివారం ఆశీర్వదించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సాధు రమేష్ రెడ్డికోదాడ మున్సిపాలిటీ 19 డివిజన్ కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు కుమారుని వివాహ కార్యక్రమం లో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించారు. ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మనవరాలు తన్మాయ్ శ్రీ, హార్విక లక్ష్మిల నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి కుమార్తె నికితా రెడ్డి-రాకేష్ రెడ్డి వివాహ కార్యక్రమానికి హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు.

# మహాశివరాత్రి సందర్భంగా ముస్తాబవుతున్న శివాలయాలు





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని ఉన్న అన్ని శివాలయాలు మహా శివరాత్రి సందర్భంగా రంగురంగు విద్యుపాలతో అలంకరించారు. మండల పరిధిలోని బనిగండ్లపాడు వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని రంగురంగు విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ స్థల, నిర్మాణ దాత ఐలూరి అంకిరెడ్డి విజయలక్ష్మి మాట్లాడుతూ మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని కమిటీ వారికి పలు సూచనలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, పెద్దమళ్ళ మోహన్ రావు, మాట్లాడుతూ అంటూ తీర్చుకునే భక్తులకు ఆలయ ప్రాంగణంలోని కోనేరు వద్ద, కట్లేరు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రగాయాలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 23)మోటర్ సైకిల్ అదువు తప్పి పడిపోవటంతో వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన కారేపల్లి మండలం గిద్దవారిగూడెం స్టేజీ వద్ద చోటుచేసుకుంది. ఎర్రబోడు గ్రామానికి చెందిన వాంకుడోత్ సోమ్లా ఖమ్మం నుండి ఎర్రబోడుకు మోటర్ సైకిల్పై వస్తున్న క్రమంలో మోటర్ సైకిల్ అదువు తప్పి క్రింద పోయాడు. దీంతో అతనికి బలమైన గాయాలు కావటంతో స్పృహ కోల్పోయాడు. చుట్టువక్కల వారు అతనిని 108 కు సమాచారం ఇచ్చి ఖమ్మం ఆసువత్రికి తరలించారు.

# బిఆర్ఎస్ శవ రాజకీయాలు మానుకోవాలి.....

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు....**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

మండల పరిధిలోనిలచ్చగూడెం గ్రామంలో మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు నివాసంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అంబటి వెంకటేశ్వరరావు అధ్యక్షత విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అంబటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. లచ్చగూడెం గ్రామానికి చెందిన నేర్సుల ఎల్లయ్య అనే రైతు సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకుంటే దానిని ప్రభుత్వ హత్యగా వక్రీకరించుట సరైన పద్ధతి కాదని, బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతులు ఎందరో ఆత్మహత్య చేసుకుంటే పట్టించుకునే వాళ్లే లేరు, ఈరోజు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతిదీ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని అన్నారు. రాజకీయ కోణంలో ప్రతిదీ చూడవద్దని తెలిపారు. మా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతాంగానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎంతో కృషి చేస్తున్నారని ముఖ్యంగా మధిర నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పథకాలను, అభివృద్ధి చేస్తుంటే టిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు ఓర్సు వీరభద్రం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె పాషా, లచ్చగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గొడుగు రమేష్, మేకపోతుల నాగేశ్వరరావు,సోపరా రంగారావు, దమ్మలపాటి భూషయ్య, దమ్మాలపాటి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# రహస్యంగా సింగరేణి క్రీడ పోటీలు.. ??

**-స్టేడియం గేట్లకు తాళాలు వేయడమేమిటి??, -ఖాళీగా గ్యాలరీలు, వృధాగా లైవ్ స్క్రీన్**

**-ఎస్ అండ్ పిసి పహారాలో ప్రకాశం స్టేడియం, -క్రీడాకారులకు పుట్టినిల్లుగా కొత్తగూడెం**

**-క్రీడలు తిలకించేందుకు క్రీడాభిమానులు అవకాశమేదీ ?**





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )-**
ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి యాజమాన్యం కోల్ ఇండియా వ్యాప్తంగా ఉన్న10 బొగ్గు పరిశ్రమలలోని క్రీడాకారులతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిన క్రీడ పోటీలను రహస్యంగా ఎందుకు నిర్వహిస్తున్నారని ఆరోప ణలు వెల్లువెత్తుతున్నాయి. ఈనెల 22,23 రెండు రోజుల పటు కొత ్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ఈ పోటీలను నిర్వహించారు. ఆనవాయితీగా వస్తున్నా కోల్ ఇండియా స్థాయి క్రీడల పోటీలు ఈ ఏడాది కొత్తగూడెంలో సింగరేణి సింగరేణి సంస్థ నిర్వహిస్తుంది. ఈ పోటీల్లో మొత్తం 19 ఈవెంట్స్ జరిగాయి. దీనిలో 10 ఈవెంట్స్ పురుషులు కాగా 9 ఈవెంట్స్ లో మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు. పరిశ్రామిక కేంద్రంగా ఉన్న కొత్తగూడెంలో క్రీడాభిమానులు అధిక సంఖ్యలో ఉన్నపటికీ ఈ క్రీడాలని తిలకిం చేందుకు అవకాశం లేకపోవడంతో క్రీడాభిమానులు నిరూత్సహానికీ గురైయ్యారు. కేవలం ప్రతి ఐదు ఏళ్లకు ఒకసారి మాత్రమే ఈ క్రీడలను నిర్వహించేదుకు సింగరేణి సంస్థకు అవకాశం దక్కుతుంది. రూ 14 లక్షలు వెచ్చించి ఈ క్రీడలను సింగరేణి సంస్థ నిర్వహిస్తున్నప్పటికీ ఎట ువంటి ప్రచార ఆర్భాటం లేకపోవడంతో క్రీడా ప్రేమికులకు కోల్ ఇం డియా క్రీడల నిర్వహణ గురించి అవగాహన లేక వీక్షించేందుకు క్రీడా ప్రేమికులు, ప్రేక్షకులు, సామాన్య జనం ఈ పోటీలకు రాలేదు. దీంతో ప్రకాశం స్టేడియంలోని గ్యాలరీలో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి.

**-గేట్లు వేసి క్రీడల నిర్వహణ??**

కొలిండియా క్రీడల నిర్వహణ పట్ల సింగరేణి అధికారుల తీరు ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదు. లక్షల ఖర్చుపెట్టి క్రీడలు నిర్వహించేవారు, క్రీడా ప్రేమికులు, జనాలు లేకుండా,వారు రాకుండా గేట్లు మూసివేసి తాళాలు వేసుకొని క్రీడలు నిర్వహించడం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు.

పోస్ట్ ఆఫీస్ నుంచి బస్టాండ్ కి వెళ్లే దారిలో ప్రకాశం స్టేడియం గేటు ప్రధాన రహదారి పై ఉంటుంది. కనీసం ప్రచారం కోసమైనా ఒక బ్యానర్ కూడా ఏర్పాటు చేయలేదు సరి కదా, ఏకంగా గేట్లకు తాళాలు వేశారు. దీంతో గ్రౌండ్ లోపల ఏం జరుగుతుందనేది ఎవ్వరికి అవగాహన లేకుండా పోయింది.

**-వృధాగా లైవ్ స్క్రీన్**

క్రీడలు చూసేందుకు ప్రేక్షకులే లేరంటే ఏకంగా రోజుకి సుమారు రూ 25,వేలు వెచ్చించి 12ఐ20 లైవ్ స్క్రీన్ ని ఏర్పాటు చేశారు. విపరీతమైన జనం వచ్చి క్రీడా పోటీలను దగ్గర నుంచి చూసే అవకాశం లేనప్పుడే ప్రేక్షకుల సౌకర్యార్థం లైవ్ స్క్రీన్లు ఏర్పాటు చేస్తారు. కానీ ఎటువంటి రద్దీ లేకుండా అసలు లైవ్ స్క్రీన్ ఎందుకు ఏర్పాటు చేశారో,దీని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అధికారులకే తెలియాలి. ప్రతిష్టాత్మకమైన క్రీడలు నిర్వహిస్తున్నప్పుడు కనీస ప్రచారం చేస్తే బాగుండేదని క్రీడా ప్రేమికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ స్థంభాద్రి ఆధ్యాత్మిక సమితి ఆధ్వర్యంలో శత సహస్ర హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం







**ఖమ్మం సూర్య కల్చరల్ న్యూస్**
మూడున్నర లక్షల పైగా హనుమాన్ చాలీసా పారాయణం లో ఇంటరే ్నషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ , జీనియస్ బుక్ ఆఫ్ రికార్డులను అందుకున్న వేములపల్లి వెంకటేశ్వరరావు , గన్నవరపు నాగేశ్వ రావులు శ్రీ స్థంభాద్రి ఆధ్యాత్మిక సమితి ఖమ్మం వారిచే ఆదివారం స్థానిక పెవిలియన్ గ్రౌండ్లో శత సహస్ర హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం అంగరంగ వైభవంగా సుమారు గా నాలుగువేల మంది పైచిలుకు భక్తులుతో అత్యంత భక్తిశ్రద్ధలతో సుమారు మూడున్నర లక్షల పైగా హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఆర్జెసి కృష్ణ వీరితో పాటు ప్రముఖులు పాల్గొన్నారు . మొట్ట మొదటి సారిగా ప్రపంచంలో రికార్డు స్థాయిలో నిర్వహించి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ మరియు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డుల స్థానని వేములపల్లి వెంకటేశ్వరరావు , గన్నవరపు నాగేశ్వరావు లు సంపాదిం చుకున్నారు . వీరికి వండర్ బుక్ ఆఫ్ ఇండి యా చీఫ్ కో ఆర్డినేటర్ బింగి నరేంద్ర గౌడ్ , జీసస్ బుక్ ఆఫ్ రికార్డు కో ఆర్డినేటర్ వివిఎల్ శర్మ లు రికార్డులను అందించారు . ఈ సందంర్భంగా వారు హిందూ సనాత ధర్మాన్ని కాపాడే దిశలో రామభక్త హనుమాన్ చాలీసా ను ఒకే కంఠంతో పలకడం చాలా విశేషం అన్నారు .

ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహి ంచినందుకు స్తంభాద్రి ఆధ్యాత్మిక సమితి చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు , సెక్రటరీ గన్న వరపు నాగేశ్వరరావు , డైరెక్టర్స్ లగడపాటి రామారావు , ప్రతాపని నరసింహారావు , కట కం చిన్న హనుమంతరావు , కురువెళ్ల జగన్మోహన్ రావు , అరవపల్లి నిరం జన్ , పివిడి ప్రసాద్ లను అభినందించారు . తెలంగాణ కో ఆర్డినేటర్ ఇసనపల్లి నాగేష్ , నాగ సాయి , నవీన్ , వివి రెడ్డి పాల్గొన్నారు .

## విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకే టాలెంట్ టెస్ట్ నిర్వహణ

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. సారయ్య.**



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**
విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని నాలెడ్జిని పెంపొందించేందుకే టాలెంట్ చేస్తూ నిర్వ హించబడుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినిగా పరుచుకో వాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కే సారయ్య కోరారు.సాహితీ జూనియర్ కాలేజ్ వేదికగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇల్లందు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మగాని హరీష్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వంతో పాటు సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఈ టాలెంట్ టెస్ట్ ప్రతిఏటా నిర్వహించడం జరుగుతుందని, వచ్చే బోర్డు ఎగ్జామ్స్ కు ముందస్తుగా ఇదొక ప్రాక్టీస్ గా విద్యార్థులకు ఉపయోగపడుతుందని పదవ తరగతి పరీక్షలు జీవితంలో మొదటి మెట్టు లాంటిదని దీన్ని బలంగా వేస్తేనే మిగిలిన మెట్లు కూడా సులువుగా ఎక్కవచ్చని వారన్నారు. ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి వారు అభినందనలు తెలిపారు, కార్యక్రమంలో సాహితి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రాంబాబు, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎన్ సాయి, ఏఐఎస్ఎఫ్ గర్ల్స్ వింగ్ అఖిల, అపర్ణ, వివిధ పాఠశాలల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సేవాలల్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ కోరం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-**
ఇల్లందు మండలం ధర్మారం తండాలో ఆదివారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఇల్లందు నియో జకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు,గ్రామ పెద్దలు ఉన్నారు.

## రాఘవమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎంఎల్ఏ రాందాస్



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**
పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రంగారావు మాతృమూర్తి రాఘవమ్మ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ వైరా ఎంఎల్ఏ రాందాస్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం రంగారావు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సమాజ వికాసానికి సాహిత్యం దోహదం

## – ఉదయసాహితి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవాధ్యక్షులు దాస్యం సేనాధిపతి

## – కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డుల ప్రదానం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుందని ఉదయ సాహితి తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత దాస్యం సేనాధిపతి పేర్కొన్నారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఉదయసాహితి(సాహిత్య వికాస వేదిక) తెలంగాణ రాష్ట్ర సర్వ సభ్య సమావేశం ఆదివారం జరిగింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో దాస్యం సేనాధిపతి ప్రసంగించారు. సమాజ మార్పును కోరే రచనలు రావాలన్నారు. అందుకు ఉదయ సాహితి వేదికగా నిలిచిందన్నారు. అనంతరం నగునూరి రాజన్న కలం నుండి జాలువారిన వెలుగు పూలు(హైకూలు) పుస్తకాన్ని, యన్నంరాబత్తిన మునీంద్ర రాసిన 'కలల కావడి' కవితా సంపుటిని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి భోగోజు ఉపేందర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వురిమళ్ల సునంద కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. వైభవంగా నేటి కవిత 5వ ఆత్మీయ సమ్మేళనంఉదయసాహితి సంస్థ అంతర్జాల వేదికగా నిర్వహిస్తున్న నేటి



కవిత ఐదవ ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేటికవిత సమూహ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. వీరిలో అర్హులైన కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డులను ప్రదానం చేశారు. కవులంతా తమ సాహిత్య ప్రస్తానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రులు వెంకటలక్ష్మి, బత్తిన గీతాకుమారి, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్, ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మి, ఉదయ సాహితీ సభ్యులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి, తులసి వెంకటరమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టు సిద్ధాంతమే

## –ప్రపంచానికి మార్క్సిజం, లెనినిజం మే మార్గం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




ఖమ్మం త్రీ టౌన్ ప్రపంచానికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టు సిద్ధాంతమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు .స్థానిక గుమస్తాల సంఘ భవనంలో సిపిఎం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ సమీక్ష నివేదికబి 24వ మహాసభ రాజకీయ తీర్మానం ముసాయిదా బుక్స్ పై స్టడీ సర్కిల్ త్రీ టౌన్ నాయకురాలు పత్తిపాక నాగసులోచన అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ స్టడీ సర్కిల్ కు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రపంచానికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టు సిద్ధాంతమే గొప్పదని మార్క్సిజం లేని నిజం ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని కమ్యూనిస్టు వ్యవస్థ వస్తే అసమానతలు ఏమీ ఉండవని ,నేడు పెట్టుబడిదారి విధానంతో ప్రపంచం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని దీనికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్ట్ సిద్ధాంతమేఈ ఆర్థిక సంక్షోభానికి కారణాలను కనుక్కోవడం కోసం పెట్టుబడిదారీ దేశాల పాలకులు కారల్ మార్క్స్ రాసిన దాస్ కాపిటల్ పుస్తకాలను చదువుతూ పరిష్కారాలను వెతుకుతున్నారని తెలియజేశారు. ప్రపంచమ ంతా ఆర్థిక సంక్షోభం పెరుగుతున్న కమ్యూనిస్ట్ లు అధికా రంలో ఉన్న చైనా లాంటి దేశాలు అభివృద్ధి వైపు సాగుతున్నాయని పెట్టుబడి దారి విధాన ానికి ప్రత్యామ్నాయం మార్క్సిజమే అని వారు అన్నారు. దేశంలో పెరు గుతున్న నిరుద్యోగం, కార్మికుల కనీస వేతనాలు అమలు కాకపోవడం ,రైతులను పొట్ట కొట్టే నల్ల చట్టాలను తీసుకురావడం, జాతీయ విద్యా విధానాన్ని బలవంతంగా విద్యార్థులపై రుద్దడం, రోజురోజుకు మహిళ లపై దాడులు పెరగడం ,వ్యవసాయం దెబ్బతినడం వీటన్నిటికీ మూల కారణం పాలక ప్రభుత్వాల పెట్టుబడి దారి దివాళాకోరు విధానాలు కారణమని విమర్శించారు.



సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో మతోన్మాద భావజాలం రోజురోజుకు తారస్థాయికి చేరుతుందని దీనికి వ్యతిరేకంగా ప్రజలు కుల,మత ,ప్రాంతాలకు అతీతంగా ఏకంకావలని అందుకోసం ప్రతి ఒక్కరూ ఐక్య పోరాటాల్లోకి రావాలని సూచించారు దేశంలో పెరిగే ధరలకు మతోన్మాద దాడులను తిప్పుకొట్టాల్సిన బాధ్యత సిపిఎం పార్టీ కార్యకర్తల పై ఉందని రోజు రోజుకి విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న మతో న్మాదం భావజాలాన్ని తిప్పి కొట్టే దానికోసం పూర్తిగా అవగాహన కల్పిం చడానికి స్టడీ సర్కిల్ నిర్వహించి సిపిఎం క్యాడర్ని మతోన్మాద భావజాలం వైపు కొట్టకపోకుండా చైతన్యవంతం చేస్తున్నామని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, త్రీ టౌన్ నాయకులు బండారు వీరబాబు యర్రా రంజిత్ ఎస్ కే సైదులు ,ఎస్కే ఇమామ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం వీరబాబు నాయకులు పోతురాజు జార్జి, బండారు సునీత, యర్రా మల్లికార్జున్, కనేకంటి శ్రీనివాసాచారి, వేల్పుల నాగేశ్వరరావు, గబ్బేటి పుల్లయ్య, నాయిని నరసింహారావు, ఎస్కే మస్తాన్, సారంగి పాపారావు యర్రా నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కాంట్రాక్టర్ భాధ్యతా రాహిత్యం

## –ఆర్ & బి అధికారుల నిర్లక్ష్యం, –ప్రజల ప్రాణాలతో చెలగాటం

## –వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత

**వైరాసూర్యమేజర్ న్యూస్:**

వైరా మధిర రోడ్డు విస్తరణ పనులు వైరా రింగ్ రోడ్డు నుంచి సోమవరం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే వరకు చేస్తున్న కాంట్రాక్టర్ భాధ్యతా రాహిత్యం మరియు ఆర్ & బి అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదం దాపురించిందని వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత అన్నారు. వైరా గురుకుల పాఠశాల నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు ఇరువైపులా గృహాలు, షాపులో ప్రజలు ఉంటే పరిస్థితి లేదు అన్నారు, పలువురు అనారోగ్యం కు గురి అవుతూ ఆసపత్రులు చుట్టూ తిరుగుతున్నారు అని అన్నారు, కనీసం భోజనం



వండుకునే అవకాశం లేదు, మట్టి, గ్రావేలు పనులు జరిగేటప్పుడు ట్యాంకర్ల ద్వారా నీరు చల్లాలి కానీ వారాలు తరబడి అలా చేయడం లేదు, రోడ్డు పైన ఏర్పడిన గతుకులు మూలం గా వాహనదారులు ప్రయాణం చేసే పరిస్థితి లేదు అన్నారు, లారీ, బస్సు, కారులు వేగం గా వెళుంటే కంకర రాళ్ళు రోడ్డు మీద ప్రయాణం చేసే వారితోపాటు ఇళ్ళ లో ఉన్న వారికి తగిలి గాయాలు పాలు అవుతున్నారు అని అన్నారు రోడ్డు విస్తరణ పనులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలి అని బొంతు సమత డిమాండ్ చేశారు.

# మాదిగలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## –: డేవిడ్ రాజు, మధుకర్

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



మాదిగలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, అందుకు వచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలని ఈటిఎండి ఫౌండర్ ఎఎం డేవిడ్ రాజు, కెయు రిటైర్డ్ ప్రొఫెసర్ జె.మధుకర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం మధ్యాహ్నం మాదిగ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టాయని, వాటిని తెలుసుకుని వినియోగించుకోవడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక రంగంలో రాణించడంపై అనేక ఉదాహరణలు ఉదహరించారు. పారిశ్రామిక రంగంలోకి ప్రవేశించక పోతే జరిగే నష్టాలను, కలిగే లాభాలను వివరించారు. డాక్టర్ జె.చంద్రమౌళేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంఈఎఫ్ నాయకులు గురుప్రసాద్, టిజిఓస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, జర్నలిస్టు నారపోగు వెంకటేశ్వరావు, బాబు, మోహన్‌రావు, జెవిఆర్, బొక్కా దయాకర్, అనిల్, అంబేద్కర్, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ పైపులైన్లు పరిశీలించిన కమిషనర్

**సూర్య ప్రతినిధి**

**ఖమ్మం**



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో నీ అమృత్ 2.0 అండర్ గ్రౌండ్ పైప్ లైన్ వర్క్ ని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదివారం పరిశీలించారు.

# ఖమ్మంలో సుందరీకరణ పనులు






**సూర్య ప్రతినిధి**

**ఖమ్మం**




ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నందు నగర సుందరీకర్ణ లో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పిస్తూ, ప్లాస్టిక్ నిర్మూలన కోసం , పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కల్పించేలా పల్లె పట్టణ వాతావరణం ప్రతిబింబిచేలా రంగుల చిత్రాలు పలు కూడళ్ళలోని గోడలపై వేయించారు.

# రాష్ట్రంలో కుల గణన చారిత్రాత్మకం

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**రాహుల్ గాంధీ ఆశయాలను ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు**

**కేంద్ర సహకారం లేకున్నా అభివృద్ధి,సంక్షేమంలో ముందున్నాం**

**బిజెపి,బిఆర్ఎస్ కులగణనపై అసత్య ప్రచారం చేస్తున్నాయి**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన చారిత్రాత్మకమైనదిగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2023 ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ హామీ మేరకు ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలకు రాజకీయ,విద్యా,ఆర్థిక ఉపాధి రంగాల్లో అవకాశాలు లభించేందుకు దోహద పడుతుందన్నారు.బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన పై అసత్య ప్రచారాలు చేస్తున్నాయని,బిజెపి పాలిత రాష్ట్రాల్లో కులగణన చేసి చూపించాలన్నారు.పదేళ్ళ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కులగణన వివరాలను ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు.బిఆర్ఎస్,బిజెపి రెండు పార్టీల నాయకుల అసత్య వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇచ్చిన హామీలను ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని,రైతు రుణమాఫీ,రైతు భరోసా సంవత్సరానికి ఎకరాకు రూ 12 వేలను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు.పదేళ్ళ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే తెలిపారు. బిజెపి,బిఆర్ఎస్ లోపాయి కారి ఒప్పందంతో కాంగ్రెస్ ను అభాసుపాలు చేయాలని చూస్తున్నాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని రాందాస్ నాయక్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లాలోని ముగ్గురు మంత్రులు, ఇద్దరు ఎంపీల సహకారంతో నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయబోతున్నామని,నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నామని తెలిపారు.పోడు భూములకు పట్టాలు,అ భూముల్లో వందలకు పైగా బోర్లను వేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం లేకున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడుపుతూ దేశంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలిపారన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నా..బిఆర్ఎస్, బిజెపి నాయకులు కళ్ళుండి చూడలేని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. దేశ ప్రజల పట్ల బిజెపికి చిత్తశుద్ధి ఉంటే దేశవ్యాప్తంగా కులగణన ను చేపట్టి ఆ వివరాలను ప్రజల ముందు ఉంచాలని సవాల్ విసిరారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కులగణనకు రాష్ట్ర ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుంటే ఎక్కడ ఆ వర్గాల ప్రజలు లాభపడతారేమోనని ఆ రెండు పార్టీల నాయకులు తెగ బాధపడుతున్నారని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా అవకాశం కలుగుతుందన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించి గెలిపించిన దానికి రెట్టింపుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఉపాధ్యాయులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరి మధుసూదన్ రావు, పొన్నేకంటి సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రొకటి సురేష్, వేల్పుల నరసింహారావు,నున్న కృష్ణయ్య,లచ్చు నాయక్, ఆర్కే నాయుడు, రామిశెట్టి నాగేశ్వరరావు, అమృనాయక్, మెంతుల కృష్ణ, నవీన్ రాథోడ్, కిషన్, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల ముగింపు వేడుకలు

**హాజరైన డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ**




**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) –** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో రెండు రోజుల నుండి నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ హాజరైయ్యారు. ముందుగా వందేమాతరం గేయం ఆలపించి ఈ ముగింపు వేడుకల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ విజయవంతంగా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని గత రెండు రోజులుగా నిర్వహించిన పోటీలలో 9 అనుబంధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 284 మంది అథ్లెట్లు పాల్గొన్న ఈ అథ్లెటిక్ పోటీలలో అథ్లెటర్లు అందరయూ అచంచలమైన సంకల్పం, నిజమైన క్రీడాస్ఫూర్తితో అద్భుతమైన ప్రదర్శనలు ప్రదర్శించారు అని తెలిపారు. ఈ అథ్లెటిక్స్ పోటీలలో జరిగిన మొత్తం 38 విభాగాలలో మొత్తం 21 బంగారు పతకాలు (పురుషులు, 17 బంగారు పతకాలు మహిళలు గెలిచారని, 38 రజత పతకాలు, 38 కాంస్య పతకాలు గెలిచారని వీటిలో, సింగరేణి సంస్థ జట్టు సగర్వంగా 5 బంగారు, 10 రజత, 3 కాంస్య పతకాలను అందజేశారు. ఇది మా పట్టుదలకు, శ్రేష్ఠతకు నిదర్శనం అని తెలుపుతూ మరికసారి పతకాలు గెలిచిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గెలుపొందిన విజేతల యిన ఓవరాల్ ఛాంపియన్, బెస్ట్ అథ్లెటర్, విన్నర్లకు, రన్నరప్ లకు ట్రోఫీలను మొదటి, ద్వితీయ, తృతీయ విన్నర్లకు, బహుమతి బహుమతి ప్రధానం చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్, పిఎం కవితా నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో విశిష్ట అతిథులుగా గుర్తింపు సంఘం (ఏఐటియూసి) అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ జనరల్ సెక్రటరీ ఎస్.నరసింహ రెడ్డి, సింగరేణి సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ పి రాజీవ్ కుమార్, ఎల్.వి.మాలతి సూర్య నారాయణ, అధికారులు, యూనియన్ నాయకులు, ,స్పోర్ట్స్ సూపర్ వైజర్లు , వెల్ఫేర్ ఎస్,పిసి, ఈ,ఎం, సివిల్, మెడికల్, ఫారెస్ట్ శాఖల సిబ్బంది, 9 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు జర్నలిస్ట్ సంఘం మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**అధ్యక్ష,ఉపాధ్యక్షులుగా పూర్ణ చందర్ రావు,ప్రభాకర్**





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండల వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం ఆదివారం జరిగింది.ఈ సమావేశంలో జర్నలిస్టుల మండల నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవమైంది.అధ్యక్షులుగా ఉరిమెళ్ళ పూర్ణచంద్రరావు(సాక్షి),ఉపాధ్యక్షులు మోదుగు ప్రభాకర్(ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శి బండ్ల వెంకటేశ్వర్లు(99 టీవీ),సహాయ కార్యదర్శి షేక్ సిద్దిఖ్(సూర్య), కోశాధికారిగా సవడం వెంకటేశ్వర్లు (ఎన్విఆర్)(వెలుగు)లను మండల వర్కింగ్ జర్నలిస్ట్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా పెండ్యాల విజయభాస్కర్(వార్త), బాపట్ల మురళి(మన తెలంగాణ), గుండా సత్యనారాయణ(నమస్తే తెలంగాణ) ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ జూలూరుపాడు మండలంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని పేర్కొన్నారు.మండల కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయించేందుకు నియోజకవర్గ ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకువెళతానన్నారు.జర్నలిస్టులకు హెల్త్ కార్డు పలు సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కె బుడెన్ (తెలంగాణ చరిత్ర), తంబర్ల పుల్లారావు(ఐ న్యూస్), మోదుగు ఆదాం(నవ భూమి), భూక్య రత్నకుమార్(విశ్వంబర), సంగం నాగరాజు(గాండివం),తదితర సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు







**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్నశ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేశారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అదేవిధంగా దేవాలయ ఆవరణలో నూతనంగా నిర్మాణం. చేయబడిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, సిబ్బంది పర్యవేక్షించారు.

**ఈ నెల 25 నుండి శ్రీ అన్నపూర్ణాసమేత కాశీ విశ్వేశ్వరస్వామివారి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవములు**

శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయబడిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని త్రయాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవం, ఆలయ వక్షోత్సవం ఈనెల 25 నుండి 27 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఈనెల 26న ఉదయం అభిషేకం, తదనంతరం అష్టోత్తర పూజ, మహన్యాస పారాయణం, సాయంత్రం 4 గం?లకు మూలమంత్ర హోమములు, విశ్వేశ్వరునికి ప్రీతిగా రుద్రహోమం, మృత్యుంజయ హోమం, 7 గం?లకు శ్రీ స్వామివారి, అమ్మవారి ఉత్సవమూర్తులను వాహనములపై కళ్యాణ మండపమునకు తీసుకువచ్చుట, రాత్రి 11.30 ని?లకు శ్రీ స్వామివారి కళ్యాణం, రాత్రి 12.00 గం?లకు లింగోద్భవకాలంలో అభిషేకం నిర్వహించనున్నారు. శ్రీ స్వామివారి కళ్యాణము, లింగోద్భవకాలంలో అభిషేకములో పాల్గొనువారు ముందుగానే తగిన రుసుము చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవాలని కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు.

# సామినేని నాగమణికి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామా

## -మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ను పరామర్శించిన మాజీ ఎంపీ నామా

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



ముదిగొండ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సామినేని హరిప్రసాద్ సతీమణి సామినేని నాగమణి శనివారం నాడు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం నాడు ముదిగొండ మండలం, మేడేపల్లి గ్రామంలో సామినేని హరిప్రసాద్ స్వగృహానికి వెళ్లి సామినేని నాగమణి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హరిప్రసాద్ తో మాట్లాడి పరామర్శించారు. నాగమణి అకాల మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మోరాంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వర్ రావు తో పాటు ముదిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు పోట్ల వెంకటప్రసాద్, బంక మల్లయ్య యాదవ్, ధనియాకుల వీరాస్వామి, కోటి అనంత రాములు, తోటమళ్ళగురు మూర్తి, మల్లెపల్లి శంకర్, కొత్తపల్లి నాగార్జున, వీరబాబు, కొమ్మూరి రమేష్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పార్టీ బీమా చెక్ను బాధితులకు పంపిణీ చేసిన

## -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండల పరిధి లోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన మాతంగి ఆశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.మృతుడు కు బీఆర్ఎస్ ఇన్సూరెన్స్ ఉన్నందున్న పార్టీ తరుపున బీమా చెక్కు ను ఆయన కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కును పార్టీ మండలా ధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య చేతుల మీదుగా అందించారు.ఆదివారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ కార్యాకర్తలకు బీమా సౌకర్యాం కల్పించిన ఘనత బీఆర్ఎస్ కు దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ నంబూరి సత్యనారాయణ,వంగూరి మహేష్,గుగులోత్ నాగయ్య, బొల్లికొండ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

### -అవగాహనా సదస్సులో దేవిడ్ రాజు, మధుకర్



ఖమ్మం (సూర్య బ్యూరో): మాదిగలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, అందుకు వచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలని ఈటిఎండి ఫౌండర్ ఎం.ఎం దేవిడ్ రాజు, కెయు రిటైర్డ్ ప్రొఫెసర్ జె.మధుకర్ పేర్కొన్నా రు. ఖమ్మంలోని అంబేద్కర్ భవన్లో ఆదివారం మధ్యాహ్నం మాదిగ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టాయని, వాటిని తెలుసుకుని వినియోగించుకోవడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక రంగంలో రాణించడంపై అనేక ఉదాహరణలు ఉదహరించారు. పారిశ్రామిక రంగంలోకి ప్రవేశించకపోతే జరిగే నష్టాలను, కలిగే లాభాలను వివరించారు. డాక్టర్ జె.చంద్రమౌళేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంఈఎఫ్ నాయకులు గురుప్రసాద్, టిజిటిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి మొదుగు వేలాద్రి, జర్నలిస్టు నారపోగు వెంకటేశ్వర్రావు, బాబు, మోహన్రావు, జెవిఆర్, బొక్కా దయాకర్, అనిల్, అంబేద్కర్, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉర్దూ ఘర్ షాదీఖానాలో ఉమ్రా యాత్రికుల సదస్సు

ఖమ్మం (సూర్య బ్యూరో):



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రత్యేక రంజాన్ గ్రూప్ ఉమ్రా యాత్రకోసం మార్చి 2న ప్రయాణం కానున్న సందర్భాన్ని పురస్కరి ంచుకుని ఈ నెల 24న నేడు ఉర్దూ ఘర్ షాదీఖానాలో ఉమ్రా యాత్రికులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు తవాఫ్ టూర్స్ అండ్ ట్రావెల్స్, హజ్ అండ్ ఉమ్రా సర్వీసెస్ బాధ్యులు హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహమ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్రా యాత్ర చేసే సందర్భంగా యాత్రికుల బాధ్యతలు, కర్తవ్యాలు, ప్రార్ధనలు తదితర అంశాలపై నిర్వహించనున్న ఈ అవగాహన సదస్సుకు జమియత్ ఉలేమా ఏ హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మౌలానా మహమ్మద్ సయిద్ అహమ్మద్ ఖాస్మీ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా మౌలానా ఖాజా నజీరుద్దీన్ సహాబ్ హాజరవుతున్నారని జవ్వాద్ తెలిపారు.

## గుంతేటిని పరామర్శించిన లింగాల రవికుమార్

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం ను ఖమ్మంలోని తన నివాసంలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మరియు ఐ ఎం ఎల్ ఏ జిల్లా అధ్యక్షులు రెంటాల ఆనంద్ కార్యదర్శి మద్రి ప్రకాష్ సభ్యులు పిడతల రామ్మూర్తి యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బెజ్జం బాలగంగాధర్ తదితరులు పరామర్శించారు.

## విజయవంతమైన గురుకుల ప్రవేశ పరీక్ష

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్





సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష విజయవంతమైంది. 2025-26 సంవత్సరానికి గురుకుల లో 5,6,7,8,9 తరగతులకు చెందిన విద్యార్థుల ప్రవేశం కొరకు పరీక్ష నిర్వహించారు. నేలకొండపల్లి గురుకుల బాలికల పాఠశాల కేంద్రంలో 477 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.కాగా జిల్లా నలుమూలల నుంచి 471 మంది పరీక్షకు హాజరయ్యారు.ఆరుగురు మాత్రం హాజరు కాలేదు. పరీక్ష పేపర్ల ను పోలీస్ స్టేషన్ నుంచి బందోబస్తు నడుమ కేంద్రంకు తీసుకొచ్చారు. విద్యార్థులతో పాటు,వారి తల్లిదండ్రులు పరీక్ష కేంద్రం కు రావటంతో గురుకులం సందడి గా మారింది. పరీక్షలను డిపార్ట్మెంట్ ఆఫీసర్ మల్లయ్య,చీఫ్ సూపరిండెంట్ యం.పద్మావతి లు పర్యవేక్షంచారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఇన్విజిలేటర్స్, సిబ్బంది పాకనాటి కన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు రోడ్లపై ప్రమాదం...

## -ఐదుగురుకు తీవ్ర గాయాలు...

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్





మండలం లోని పలు చోట్ల రోడ్ల పై ప్రమాదాలు జరిగాయి. ఐదుగురు కు తీవ్ర గాయాలైయ్యాయి. నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మం కు చెందిన వేణుకుమార్, సంధ్య దంపతులు మరియు చిన్నారి ని బైక్ పై కోదాడ వైపు వస్తున్నారు. మండలం లోని ఆచార్లగూడెం వద్దకు రాగానే...బైక్ అదుపు తప్పి...పడిపోయారు.ఈ ప్రమాదంలో భార్య, భర్తలకు తీవ్ర గాయాలైయ్యాయి.వీరిని 108 ద్వారా ఖమ్మం తరలించారు.అదే విధంగా నేలకొండపల్లి కి చెందిన షేక్ మదర్షవలీ (30) అనే యువకుడు కోదాడ వైపు నుంచి నేలకొండపల్లి కి వస్తుండుగా.. .పెట్రోల్ బంక్ సమీపంలో డివెండర్ తగిలి తీ వంగా గాయపడాడు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.అదేవిధంగా మండలంలోని చెరువు మాదారం క్రాస్ రోడ్డు వద్ద బైక్ నుంచి పడి ఇరువురు కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని కోదాడ తరలించారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకలలో చిన్నాలకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన జర్నలిస్ట్ నాయకులు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని రాయగూడెం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ తీగ రమణయ్య మనవడు, మనవరాలు నూతన వస్త్రాలంకరణ మరియు పంచెకట్టు వేడుకలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఆదివారం చిన్నారుల స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, సూరేపల్లి రామారావు, బీఆర్ఎస్ నాయకులు నంబూరి సత్యనారాయణ, షేక్ హుస్సేన్,జర్నలిస్టు సంఘం నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు, పెంటమళ్ల కోటయ్య, మల్లెల ఉపేందర్, గంజికుంట్ల వెంకన్న, సకినేటి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఉన్న చైతన్య విద్యాసంస్థలను రద్దు చేసి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -శ్రీ చైతన్య విద్య సంస్థలను గుర్తింపు రద్దు చేసేంతవరకు దశల వారి కార్యక్రమాలు పిలుపు

### -పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో పి.డి.ఎస్.యు జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో యోగా నందిని విద్యార్థిని ఆత్మహత్యకు కారకులైన ప్రతి ఒక్కరి పైన క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు మార్కులు, ర్యాంక ల పేరుతో విద్యార్థుల మానసిక పరిస్థితిని అర్థం చేసుకోకుండా ఒత్తిడికి గురి చేస్తూ అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ ప్రత్యక్షంగా విద్యార్థుల చావులకు కారణమవుతున్నారన్నారు. విద్యార్థులు చనిపోత న్నప్పటికీ జిల్లా విద్యాధికారులు, ఇంటర్మీడియట్ బోర్డు కనీసం శ్రీ చైతన్య విద్యా సంస్థల పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా కార్పొరేట్ విద్యాసంస్థలు ఇచ్చే డబ్బులకు లాలుచపడి విద్యార్థుల మరణాలకు ప్రభ త్వాలు కూడా కారణమవుతున్నాయనీ ఆరోపించారు. ఒక కళాశాల పేరుతో పర్మిషన్ తీసుకుని 4 లేదా 5 బ్రాంచ్ లను అక్రమ పద్ధతుల్లో తెరిచి ఇంటర్మీడియట్ బోర్డ్ నార్మ్స్ ను పాటించకుండా, విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించకుండా, నాణ్యమైన భోజనాన్ని కూడా అందించకుండా విద్యాబోధనలను నిర్వహిస్తున్నారన్నారు. సంస్థ ఎదుగుదల ల, పేరు కోసం విద్యార్థులను క్లాస్ రూములలో అవమానకరంగా మాట్లాడడం, విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజు కట్టకపోతే విద్యా ర్థులను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతున్న డిఐఈఓ పట్టించుకోకపోవడం జరుగుతోంది. ఈ సంస్థలో మరణించిన విద్యా ర్థుల మృతి పట్ల న్యాయ విచారణ జరిపించి కారకులైన వారిని కఠినంగా శిక్షించా చాలని బాధిత కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షాన పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి ఖమ్మం శ్రీ చైతన్య విద్యాసంస్థలు రద్దయ్యే తవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వ యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని, డిటెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ గాంధీ, సాగర్, కిరణ్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయండి: సోమయ్య

### -ఉద్యమకారులకు అన్యాయం చేసింది బీఆర్ఎస్, బీజేపీ..

### -ఇళ్ళ స్థలాలతో పాటు, ఇండ్లు మంజూరు చేయాలని కోరిన ఉద్యమకారులు..

### -కూసుమంచిలో ఘనంగా ఉద్యమకారుల సమావేశం..





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...** తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఉద్యమకారుల త్యాగాలు, బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని గతంలో పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం చేసిందని, ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు అండగా ఉండాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య కోరారు. కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ లో ఉద్యమకారుల జేఏసీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ మిగులు బడ్జెట్ గా ఉండే తెలంగాణ ను అప్పుల తెలంగాణగా మార్చడమే కాకుండా తెలంగాణ ద్రోహులను అందలమెక్కించి, ఒక నియంతగా అప్రజాస్వామిక ధోరణిలో మాజీ సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ పరిపాలన ను ఉందన్నారు. తెలంగాణ ను వ్యతిరేకించిన వారిని పక్కనేసుకుని, పదవులిచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాస్వామ్యకవాదులను మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు బిఆర్ఎస్ కు అదో గతి పట్టించిన పరిస్థితి తెలంగాణ లోనే ఉందన్నారు. మేనిఫెస్టోలో పలు హామీలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి 15 మాసాలు దాటిన పూర్తిస్థాయిలో హామీల అమలుకు ప్రయత్నాలు చేయకపోవడం దారుణమన్నారు. టిఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పార్టీ కూడా కాలయాపనతో హామీల అమలుపట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తే టిఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పార్టీ కూడా అధోగతి పాలు కావడం ఖాయం అన్నారు. గత ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ఎంతో కృషి చేశారని, నాడు కాంగ్రెస్ పార్టీ, పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఉద్యమకారులను ఆదుకుంటామని హామినిచ్చారని, ఆ హామీలు అమలు కోసం ఉద్యమకారులు యాచించాల్సిన పరిస్థితిని కల్పించొద్దని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా కొనసాగిన ఉద్యమాలు, పోరాటాలు ,కొన్ని వందల మంది ఆత్మబలిదానాలు ,కోట్లాదిమంది ఆకాంక్షలు ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని, ఆ ఉద్యమం చేసిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి మర్చిపోవద్దని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానంతో సహా తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు గత ఎన్నికలలో తమ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని కోరారు. ఇప్పటికీ సమయం మించి పోలేదని ... తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఇస్తామన్న 250 గజాల స్థలాలను, పెన్షన్లను పంపిణీ చేసేందుకు వెంటనే కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటుకు, అదేవిధంగా దీనిపై టైం బాండ్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు, త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి విజయతీరాలు చేరవేయాలంటే ఉద్యమకారులతోపాటు ఇతర వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ యుద్ధ ప్రతిపాదికన అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమం సాగిన దానికి కారణం కేవలం భౌతిక తెలంగాణ మాత్రం కాదని అది ఒక సామాజిక తెలంగాణ కుల, సామాజిక తెలంగాణ ఏర్పాటు కోసమే సకలజనులు ఉద్యమంలో పాలుపంచుకున్నారని, ఉద్యమ ఫలితాలు కూడా వారికి దక్కాలని , తెలంగాణ ద్రోహులకు ఎంత మాత్రం కాదని తెలిపారు. టిఆర్ఎస్ తరహాలో కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ వెళ్తే ...తగ్గిన ఫలితం అనుభవించక తప్పదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు అంశంపై గత 15 మాసాలుగా ఎలాంటి కార్యాచరణ ప్రారంభించకపోవడంపై తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ... ఆందోళన కార్యక్రమాలకు తెలంగాణ ఉద్యమకారులు శ్రీకారం చుట్టే పరిస్థితిని కల్పించక పోవడమే కాంగ్రెస్ పార్టీకి మంచిదని హితవు పలికారు. అనంతరం పమ్మి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటాపాటా అందర్ని అలరించింది. తెలంగాణ ఉద్యమ పాటలతో ఫంక్షన్ హాల్ దద్దరిల్లింది. గద్దర్ వేషధారణలో పాటలో అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ రామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవి రెడ్డి, రాష్ట్ర నాయకులు అన్వర్ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తుల్జా రెడ్డి, డిజిటల్ మీడియా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కోశాధికారి చంద్రన్న ప్రసాద్, కళాబృందం రాష్ట్ర నాయకులు పాలకుర్తి కృష్ణ, అంబాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మిబండ క్యాంపస్ నారాయణ స్కూల్‌లో మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ అవార్డులు




**ఖమ్మం (సూర్య బ్యూరో):** నారాయణ స్కూల్ జమ్మిబండ క్యాంపస్లో మాస్టర్ ఓరేటర్ పోటీని జరుపుకున్నారు . ఇది విద్యార్థుల అసాధారణమైన పబ్లిక్ స్పీకింగ్ ప్రతిభను హైలైట్ చేసింది . నారాయణ పాఠశాల జమ్మిబండ ఆవరణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఖమ్మంలోని నారాయణ సంస్థల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాంకి మరియు తెలంగాణ స్కూల్స్ ఆర్%వి%డి స్వాతి , లక్ష్మి బహుమతులు ప్రదానం చేశారు . అలాగే పాల్వంచ , సత్తుపల్లి , ఖమ్మం ఓఎన్ఎస్ఎస్ , ఖమ్మం ఈఎన్ఎస్ఎస్లకు చెందిన 92 మంది అభ్యర్థుల్లో 50 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రథమ , ద్వితీయ , తృతీయ స్థానాల్లో నిలిచారు . గౌరవనీయులైన న్యాయమూర్తుల ప్యానెల్లో న్యాయవాది లలిత , ప్రభుత్వ ఉపాధ్యాయుడు రంజిత్ , సౌమ్య మరియు ఇంగ్లీష్ హెచ్ ఓ డి రమేష్ లు ఉన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి , జోనల్ కో ఆర్డినేటర్లు , ప్రధానోపాధ్యాయులు రేఖ, అమలోద్భవి , నరసింహారావు , శ్రీనివాస్‌రెడ్డి , రామ్ మూర్తి , ఏ.ఓ లు నరసింహారావు ,కిషోర్ , నాగేశ్వరరావు లు ఈ కాంటెస్ట్ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు . ఈ సంఘటన తన విద్యార్థులలో సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించడానికి నారాయణ స్కూల్ యొక్క నిబద్ధతను తెలియజేస్తుంది .

## నికిత రెడ్డి,రాకేష్ రెడ్డి లను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల, సండ్ర, దయాకర్ రెడ్డి.....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...** కూసుమంచి మండల నాయకులు బొల్లెంపల్లి సుధాకర్ రెడ్డి, రమాదేవి కుమార్తె నికిత రెడ్డి, కేసముద్రం మండలం, గ్రామ నివాసి కోయగూరి యాకుబ్ రెడ్డి,నీరజ కుమారులు రాకేష్ రెడ్డి వివాహ వేడుకలు ఆదివారం ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణ పురంలోని టీసీవీ రెడ్డి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ నంబూరి దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ నాయకులు స్వర్ణ కుమారి,బీరెడ్డి నాగచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ లు భానోత్ శ్రీనివాస్ నాయక్, యాడవెల్లి ముత్తయ్య, బోడ మంగీలాల్, జుకూరి గోపాల్ రావు, రామసహాయం వెంకటరెడ్డి కాంగ్రెస్ నాయకులు మాదాసు ఉపేందర్,భారీ వీరభద్రం,బాల కృష్ణారెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి, మోదుగు వీరభద్రం, ముదిరెడ్డి కేశవరెడ్డి, భానోత్ పీర్యా నాయక్, సత్యం నాయక్, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, అధికారులు,పత్రికా విలేకరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు.

## చైతన్య హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

**-ముఖ్యఅదితులు గా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**


**-ప్రముఖ వైద్యులు గంగరాజు**





**కల్లూరు ఫిబ్రవరి 23(సూర్య న్యూస్):**
మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి నందు పోట్రూ లక్ష్మయ్య కాంప్లెక్స్ లో నూతన ంగా ఏర్పాటుచేసిన చైతన్య హాస్పిటల్ ను సత్తుపల్లి శాసనస భ్యురాలు డాక్టర్ మట్ట రాగమ యి, ముఖ్యఅతిథిగా పాల్గొన్న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అరుదైన వైద్య సేవలు అందించేందుకు అత్యాధునిక సదుపాయాలతో కూడిన వైద్యశాలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. అత్యవసర సేవల కోసం హడావుడిగా దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా కల్లూరు లోనే వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమాను సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు వేము గంగరాజు, ఎ ఎం సి చైర్మన్ భాగం నీరజ దేవి, కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు, ప్రభాకర్ చౌదరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు,దారా రంగా(కాంగ్రెస్ రంగా),మట్టా రామకృష్ణ, యాసా శ్రీకాంత్, భూక్య శివకుమార్, తోట సుబ్బారావు, కాంతారావు, రవి, మేకల కృష్ణ, వేముకృష్ణ, మేకల రవి,హనుమ ంతరావు, వేము సాగర్, బీరవల్లి శ్రీనివాసరావు, కల్లూరు పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం, ఆధ్వర్యంలో ఏలూరి కి ఘన సన్మానం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ ఉద్యోగుల జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ను ఖమ్మం నగరంలోని వారి నివాసం వద్ద, 2025-2028 సంవత్సరాలకు గాను ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల (హాస్టల్ వెల్ఫేర్) ఫోరం, ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష, కార్యదర్శులు వారి కార్యవర్గం, ప్రాథమిక సభ్యుల ఇబ్బందులను, సమ స్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలని, ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ, తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల (హాస్టల్ వెల్ఫేర్) ఫోరం,ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్స్ ఎండి.అస్లాం, ఎన్.విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఉపాధ్యక్షులు కే.వీరభద్రరావు, ఎం.కోమలి, జాయింట్ సెక్రెటరీలు పి.మాధురి, ఎన్.నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్.నాగమణి, ఆఫీస్ సెక్రటరీ టి.స్టాలిన్, ఈసీ మెంబర్స్ ఎం.వెంకటకృష్ణ, జై.నరసింహారావు, బి.వసంత, జి.కరుణాకర్, జి.వరలక్ష్మి, అబ్దుల్ ముఖిత్, పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబైన మధిర శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయం

**- మృత్యుంజయ స్వామి దేవాలయ విశిష్టత**













**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని వైరా నది ఒడ్డున ఉన్న పురాతన శివాలయం మహాశివరాత్రి జాతరకు ముస్తాబైంది. ప్రసిద్ధ కాశీ పుణ్య క్షేత్రంలోని ఆలయాన్ని పోలిన విధంగా ఇక్కడి ఆలయం కూడా ఊరికి పడమర వైపున ఉంది. మహాశివరాత్రి పర్వదినం రోజున ఆలయంలో కొలువుదీరిన శ్రీ మృత్యుంజయ స్వామిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల ప్రజలు తరలివస్తారు. ఐదు రోజులపాటు ఇక్కడ మహాశివరాత్రి జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ కమిటీ పూర్తి చేసింది

**మృత్యుంజయ స్వామి దేవాలయ విశిష్టత**

ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో తెలంగాణ రాష్ట్ర చిన్న కాశీగా పేరుగాంచిన శ్రీ మృత్యుంజయ స్వామివారి దేవాలయంలో నిత్యం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉంటారు. ఇక్కడ స్వామి వారిని మృత్యుంజయునిగా కొలుస్తూ మధిర పట్టణం,పరిసర ప్రాంత ప్రజలు స్వామి వారిని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు.ఇక్కడి దేవాలయంలో ఐదు ద్వారాలు కలిగి ఉండటం దేవాలయం యొక్క ప్రత్యేక విశిష్టత. కాశీ తరహాలో దేవాలయానికి ఉత్తర దిక్కున వైకుంఠధామం, పడమటి దిక్కున ఉత్తర దిక్కు నుండి దక్షిణ దిక్కుగా ప్రవహించే వైరా నది, తూర్పు దిక్కున మధిర పట్టణం ఇక్కడ ప్రత్యేకత. ఇది కాకుండా కార్తీక మాసంలో స్వామివారి కి వేలాది మంది భక్తుల ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం,అయ్యప్ప మాల దారుల సమక్షంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడం,ఆకాశ దీపాల కార్యక్రమం నిర్వాహణ ఈ దేవాలయానికి మరో ప్రత్యేకత.ప్రతి సంవత్సరం ఆలయ నిర్వాహకులు అంగరంగ వైభవంగా మహాశివరాత్రి నాడు శివపార్వతుల కళ్యాణ మహెూత్సవ వేడుకలు నిర్వహించడం, మహా జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తారు శివపార్వతులకళ్యాణం వీక్షించేందుకు ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు వేల సంఖ్యలో పాల్గొం టారు.ఈ విధంగా మధిర పట్టణంలోని మృత్యుంజయ స్వామివారి దేవాలయంలో ప్రజలు నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి అనుగ్రహాన్ని పొందుతూ ఉంటారు.ఈ తిరునాళ్లు సందర్భంగా దుకాణాల ఏ ర్పాటు, లడ్డూ ప్రసాదం, కొబ్బరికాయల అమ్మ కం, కొబ్బరిచిప్పల సేకరణ, జాయింట్ వీల్ ఏ ర్పాటుకు దేవాదాయ శాఖ అధికారులు వేలం నిర్వహిస్తారు . ఈ వేలం పాటకు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి అవిచ్ఛాయికులు యాలం పాటలో పాల్గొంటారు. కొబ్బరికాయలు ఈ సంవత్సరం 71 వేలకు పోగా 23 లక్షలకు పాడారు ఎండోమెంట్ వారు ఆలయానికి ఆదాయంగా పరిగణిస్తారు. ఈ జాతర సందర్భంగా పొట్టేళ్ల పందాలు ఎడ్ల పందాలు నిర్వహిస్తారు మరియు ఈ ఐదు రోజుల జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు ఈ కార్యక్రమాలను భక్తులు విరివిగా వీక్షిస్తారు.

## శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**-వందలాదిమంది భక్తులతో ఆలయం కిటకిట,-మహా అన్నదాన కార్యక్రమం**







**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**
కళ్యాణం కమనీయం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం వైభోగం సీతా సమేత శ్రీరాముడి కళ్యాణం కమనీయంగా జరిగింది.స్వస్థ శ్రీ చాంద్రమానేన క్రోధినామ సంవత్సర మాఘమాసం దశమి లగ్నంలో లగ్నం దైవ సుహూర్తమున అర్చకులు ఆదిత్యశర్మఆధ్వర్యంలో అత్యంత వేదమంత్రోచ్ఛ ప్రవచనాలతో వైరా చెరువు గట్టు అలుగులు వద్ద శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభోవ పే తంగా జరిగింది ఈ వేడుకను వందలాది మంది భక్తులు కనులారాతిలకించిపునీతులయ్యారు ఉదయం 7:30 నుండి పంచామృ తములతో అభిషేకాలు అష్టోత్తర పూజా కార్యక్రమాలు 9 గంటలకు హనుమాన్ చాలీసా భజన కార్యక్రమం నిర్వహించారు అనంతరం 12 గంటలకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్ర మాన్ని ఆలయ కమిటీ చైర్మన్ చావా శ్రీనివాసరావు కమిటీ సభ్యులు చింత నిప్పు వెంకటయ్య లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ సాయిబాబా మందిర కమిటీ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ ప్రారంభించి భక్త మహాశయులకు కళ్యాణ మహెూత్సవ శుభాకాంక్షలు తెలిపారు అన్నప్రసాద కార్యక్రమాని కి వందలాది మంది భక్తులు పాల్గొన్నారు అత్యంత వైభవపీతంగా జరిగిన ఈ కళ్యాణ వేడుకలకు మండలంలోని నలుమూలల నుండి వందలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు తమ కోర్కెలను తీర్చాలని వేడుకున్నారు దేవాలయ కమిటీ సభ్యులు చింత నిప్పు వెంకటయ్య చెరుకూరి శ్రీనివాసరావు మన్నేపల్లి ప్రదీప్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ నుండి భక్తులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు ఈ కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వరరావు శారదా దంపతులు వనమా చిన్ని దంపతులు మిట్టపల్లి వెంకటరమణ దంపతు లు మిట్టపల్లి శివ నాగభూషణం దంపతులు ఏలూరు వెంకటేశ్వ రరావు దంప తులు పైడిపల్లి జగన్మోహన్రావు శ్రావణి దంపతులు ఏలూరి నరసిం హారావు దంపతులు రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశే ఖర్ మాజీ ఎంపీపీ కట్టా కృష్ణర్జునరావు మాజీ మార్కెట్ చైర్మన్లు శ్రీరావ ఎనేని రామస్వామి షేక్ సొందు సాహెబ్ నిర్వాహకులు ఊరుకొండ వెంక టేశ్వరరావు కొత్తూరు రమణ సూర్యదేవర శ్రీధర్ మన్నేపల్లి ప్రదీప్ తాళ్లప ల్లి కృష్ణ వాసిరెడ్డి రమేష్ పరుచూరి రాము డివిఎస్ నారాయణ ఏపూరి రాజారావు పులికృష్ణార్జునరావు వై బుచ్చి రామారావు గజ్జల కృష్ణమూర్తి పిల్లల మర్రి శ్రీకాంత్ మిట్టపల్లి నరసింహారావు తన్నీరు కృష్ణవేణి శేష కుమారి తదితరులు కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని తిలకించారు.